ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -122 | పేజీలు - 08 | వెల - 03/- | బుధవారం 13 ఆగస్టు 2025

## ఏపీకి సెమీ కండక్టర్ పరిశ్రమ...

- కేంద్రం నిర్ణయంపై సీఎం చంద్రబాబు హర్షం
- ఆంధ్రప్రదేశ్‌కు సెమీ కండక్టర్ యూనిట్ కేటాయించిన కేంద్రం
- కేంద్ర కేబినెట్ నిర్ణయం ఆమోదం
- ఏర్పాటు చేయనున్న దక్షిణ కొరియాకు చెందిన అపాక్ట్ కంపెనీ
- రూ. 468 కోట్ల భారీ పెట్టుబడితో ప్లాంట్ నిర్మాణం
- కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ఫోన్ చేసి ధన్యవాదాలు తెలిపిన సీఎం
- మొబైల్స్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల కోసం చిప్స్ ఉత్పత్తి



2లో.

## జస్టిస్‌వర్మపై అభిశంసనకు లోక్ సభలో శ్రీకారం

- అలహాబాద్ హైకోర్టు జడ్జి యశ్వంత్ వర్మపై అభిశంసన ప్రక్రియ
- లోక్‌సభలో తీర్మానాన్ని చదివి వినిపించిన స్పీకర్ ఓం బిర్లా
- జడ్జి నివాసంలో కాలిపోయిన కరెన్సీ దొరకడమే ప్రధాన ఆరోపణ
- విచారణకు సుప్రీంకోర్టు జడ్జి నేతృత్వంలో త్రిసభ్య కమిటీ ఏర్పాటు
- భారత చరిత్రలో ఒక సిట్టింగ్ జడ్జిపై అభిశంసన ఇది మూడోసారి
- లోక్‌సభ, రాజ్యసభలకు చెందిన 209 మంది ఎంపీల మద్దతు



# గడువులోగా పనులు పూర్తవ్వాలి

**అమరావతి కోసం రూ.81,317 కోట్ల మేర పనులు**
**సిఆర్‌డిఎ ప్రతిపాదనలపై చంద్రబాబు సమీక్ష**



- పక్కాగా ఉచిత బస్సు ప్రయాణ పథకం
- ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు
- స్త్రీశక్తి సన్నద్ధతపై చంద్రబాబు నాయుడు సమీక్ష



అమరావతి, **ఆగస్టు 12, (రిపబ్లిక్ న్యూస్):** ఏపీ రాజధాని నిర్మాణం కోసం మొత్తం రూ.81,317 కోట్ల మేర పనులను సీఆర్డీయే ప్రతిపాదించిందని సీఎం చంద్రబాబు తెలిపారు. మంగళవారం అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో పురపాలక శాఖ మంత్రి నారాయణ, పురపాలక, సీఆర్డీయే, ఏడీసీ ఉన్నతాధికారులు, నిర్మాణ పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు హాజరయ్యారు.

రాజధానిలో ప్రస్తుతం రూ.50,552 కోట్ల విలువైన పనులకు -టె-ండర్లు పిలిచినట్లు- సీఎం చెప్పారు. 74 ప్రాజెక్టుల పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. హౌసింగ్, ఇతర భవనాల నిర్మాణాలు, ఎల్పీఎస్ మౌలిక సదుపాయాలతోపాటు- రోడ్లు, డక్ట్‌లు, వరద నియంత్రణ పనులు కూడా చేపట్టినట్లు- వెల్లడించారు. రికార్డు -టైమ్‌లో రాజధాని నిర్మాణాలు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను సీఎం ఆదేశించారు. మిగతాది 2లో...



## వాణిజ్య ఒప్పందంపై చర్చలు కొనసాగుతున్నాయి

- ట్రంప్ అధిక సుంకాలు.. అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై కేంద్రం కీలక ప్రకటన
- ఆగస్టు 7 నుంచి కొన్ని భారత వస్తువులపై 25 శాతం సుంకం విధింపు
- ఆగస్టు 27 నుంచి మరికొన్నింటిపై అదనంగా మరో 25 శాతం సుంకం
- అమెరికా చర్యలు అన్యాయమైనవని, అహేతుకమైనవని పేర్కొన్న భారత్
- ఫార్మా, ఎలక్ట్రానిక్స్ రంగాలకు ప్రస్తుతానికి సుంకాల నుంచి మినహాయింపు

2లో.

## కృష్ణమ్మ పరవళ్లు,,!

- శ్రీశైలం జలాశయం కు మళ్లీ పెరిగిన వరద ఉధృతి
- ముచ్చటగా మూడోసారి 4 రేడియల్ క్రస్ట్ గేట్లు ఎత్తిన వైనం..
- 2.02 లక్షల క్యూసెక్కులు దిగువకు విడుదల

**నంద్యాల ఆగస్టు 12, (రిపబ్లిక్ న్యూస్):** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలు, వరదల కారణంగా కృష్ణమ్మ ఉప్పొంగిపోతోంది. ఎగువన ఉన్న జలాశయాల నుంచి భారీగా నీటిని విడుదల చేయడంతో శ్రీశైలం జలాశయంలోకి వరద ప్రవాహం వేగంగా చేరుతోంది. ఈ నేపథ్యంలో అధికారులు రేడియల్ క్రస్ట్ గేట్లను ఎత్తి, నాగార్జునసాగర్ వైపు నీటిని విడుదల చేశారు. మిగతాది 2లో...



## అప్రమత్తంగా ఉండాలి

- తెలంగాణకు భారీ వర్ష సూచనతో అప్రమత్తం
- 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశం
- కరెంట్, మంచినీటి ఇబ్బంది రాకుండా చర్యలు
- ఉద్యోగులకు మూడురోజుల పాటు సెలవులు రద్దు
- అధికారులు, కలెక్టర్లతో సీఎం రేవంత సమీక్ష

హైదరాబాద్, **ఆగస్టు 12, (రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణలో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. అధికారులు, జిల్లా కలెక్టర్లు, మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మూడు రోజుల పాటు అధికారులు, మిగతాది 2లో...



## 31 కార్పొరేషన్లకు చైర్మన్ల నియామకం..

**నామినేటెడ్ పదవులను భర్తీ చేసిన ఎన్డీయే ప్రభుత్వం**
**జనసేన, బీజేపీ నేతలకు కీలక బాధ్యతలు**



అమరావతి, **ఆగస్టు 12, (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియను వేగవంతం చేసింది. ఎన్నికల్లో కూటమి విజయానికి కృషి చేసిన నేతలకు తగిన గుర్తింపునిస్తూ, వివిధ కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించింది. ఈ మేరకు 31 మందితో కూడిన జాబితాను ప్రభుత్వం మంగళవారం అధికారికంగా విడుదల చేసింది. సామాజిక సమీకరణాలకు పెద్దపీట వేస్తూ ఈ నియామకాలు చేపట్టడం గమనార్హం. మిగతాది 2లో...

## ప్రశాంతంగా పోలింగ్

### పులివెందులలో ముగిసిన పోలింగ్

- ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా పోలీసుల చర్యలు
- ఎంపీ అవినాశ్ రెడ్డి అరెస్ట్!
- పులివెందుల, ఒంటిమిట్టలో జడ్పీటీసీ ఉప ఎన్నికల పోలింగ్
- రెండు మండలాల్లో 1500 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత



పులివెందుల, **ఆగస్టు 12, (రిపబ్లిక్ న్యూస్):** ఎ): వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల పోలింగ్ ముగిసింది. సాయంత్రం 5 గంటల వరకు క్యూలైన్లలో ఉన్నవారిని ఓటు- హక్కు వినియోగించు కునేందుకు అధికారులు అనుమతించారు. రెండు చోట్లా 11 మంది చొప్పున అభ్యర్థులు బరిలో నిలిచారు.

ఈ ఎన్నికల్లో ప్రధాన పోరు తెదేపా, వైకాపా మధ్యే జరిగింది. పులివెందులలో తెదేపా అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి, వైకాపా అభ్యర్థి హేమంత్‌రెడ్డి.. ఒంటిమిట్టలో ముద్దు కృష్ణారెడ్డి (తెదేపా), ఇరగం రెడ్డి (వైకాపా) తలపడ్డారు. పులివెందులలో 15, ఒంటిమిట్టలో 30 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ నిర్వహించారు. మిగతాది 2లో...

## బండి సంజయ్‌కి కేటీఆర్ లీగల్ నోటీసులు..!

- ఫోన్ ట్యాపింగ్ కేసులో తనపై నిరాధార ఆరోపణలు చేశారన్న కేటీఆర్
- బాధ్యతారహితంగా మాట్లాడారని ఆగ్రహం
- బండి సంజయ్ వెంటనే క్షమాపణలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్



2లో.

# కృష్ణమ్మ పరవళ్లు..!

(మొదటి పేజీ తరువాయి)

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు కృష్ణమ్మ పరవళ్ల తొక్కుతోంది. ఎగువన ఉన్న జలాశయాల నుంచి భారీగా వరద విడుదల చేస్తున్న నేపథ్యంలో శ్రీశైలం జలాశయంకు భారీగా వరద వచ్చి చేరుతుంది. అధికంగా శ్రీశైలం జలాశయం లోకి 1,89,014 క్యూసెక్కుల నీరు రావడంతో మంగళవారం ఉదయం 8 గంటలకు నాలుగు రేడియల్ ట్రస్ట్ గేట్ల ను పది అడుగుల మేర ఎత్తి నాగార్జునసాగర్ కు క్రిందకి నీరు వదిలారు. జూరాల, సుంకేశుల బ్యారేజ్‌ల నుంచి శ్రీశైలం ప్రాజెక్టులోకి 1,89,014 క్యూసెక్కులు చేరుతుండగా.. విద్యుదుత్పత్తి ద్వారా ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు 65,689 క్యూసెక్కులను దిగువన సాగర్‌కు విడుదల చేస్తున్నారు.మహారాష్ట్ర, కర్ణాటక లలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మలప్రభ, ఘటప్రభలలో వరద పోటెత్తుతోంది. దాంతో ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్‌లలోకి వరద ఉధృతి పెరిగింది. శ్రీశైల జలాశయంలో అధికారులు తెలిపిన లెక్కల వివరాల ప్రకారం.. పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం జలాశయంలో 882.60 అడుగులున్నాయి. జలాశయంలో నీటి సామర్థ్యం 215.8070 టీఎంసీలు కాగా, ప్రస్తుతం జలాశయంలో నీటి సామర్థ్యం 202.5056 టీఎంసీలుగా నమోదైంది. విద్యుత్ ఉత్పత్తి కి కుడి ఎడమల నుంచి 65,689 క్యూసెక్కుల నీటిని సాగర్ కు విడుదల చేస్తున్నారు.ఏపీ జల విద్యుత్ కోసం 30,374 క్యూసెక్కుల నీటిని వాడుతుండగా, తెలంగాణ ప్రాంతం నుంచి 35,315 క్యూసెక్కుల నీటిని జల విద్యుత్ కోసం వినియోగిస్తున్నారు. గత నెల 4వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీశైలం నుంచి 4గేట్లను పైకి ఎత్తి కిందకి నీరు విడుదల చేశారు. తిరిగి రెండవసారి జులై 20వ తారీకున గేట్లు ఎత్తి కిందకి నీరు వదిలారు. ముచ్చటగా మూడోసారి ఆగస్టు (%ూబస్త్రబర్%) నెలలో 12వ తేదీన నాలుగు రేడియల్ క్రస్ట్ గేట్లను పది అడుగుల మేర ఎత్తి సాగర్ కు నీరు వదిలారు.ప్రస్తుతం శ్రీశైలం జలాశయం కు ఇన్ ఫ్లో 1,89,014 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. ఇందులో జూరాల ప్రాజెక్టు (%జీబతీుశ్రీు ూతీశీయవష్%) నుంచి 28,870 క్యూసెక్కుల నీరు, స్పిల్ వే నుంచి 1,17,385 క్యూసెక్కుల నీరు, సుంకేసుల ప్రాజెక్టు నుంచి36,909, క్యూసెక్కుల నీరు, హంద్రీ నుంచి 5890 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. శ్రీశైలం జలాశయం నుంచి క్రిందకు 2,02,456 క్యూసెక్కుల నీరును సాగర్ కు వదులుతున్నారు. ముచ్చటగా ఈ ఏడాది మూడోసారి ట్రస్ట్ గేట్లే ఎత్తటంతో ప్రయాణికుల సందడి మొదలైంది.

# గడువులోగా పనులు పూర్తవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలోని మహిళలు అందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్ట్ 15 నుంచి ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం స్త్రీశక్తి' సన్నద్ధతపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సచివాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సమీక్షలో సీఎం అధికారులను ఆదేశించారు. అధిక రద్దీకి అవకాశం ఉండటంతో ట్రాఫిక్ నిర్వహణ సమర్థంగా చేయాలని, అందుకు తగ్గట్టు- సామర్థం పెంచుకోవాలని, భద్రత కూడా ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని... ఎక్కడా ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని సూచించారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం అమలుకు సంబంధించి ప్రయాణికుల నుంచి ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ తీసుకుని, దానికి అనుగుణంగా పథకాన్ని మరింత మెరుగ్గా అమలు పరచాలని సీఎం నిర్దేశిరచారు. సర్వీస్ ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా సేవలు అందించేలా చూడాలన్నారు. ఈపోస్ మిషన్లకు జీపీఎస్ తప్పనిసరిగా ఎనేబుల్ చేసి ట్రాక్ చేయడం ద్వారా ప్రయాణికులకు సమాచారాన్ని అందించాలి. ఆర్టీజీఎస్‌తో అనుసంధానమై పనిచేయాలి. సమస్యలు ఎక్కడైనా ఉత్పన్నమైతే వాటిని వెంటనే పరిష్కరించేలా వ్యవస్థ సిద్దంగా ఉండాలి. బస్ స్టేషన్లు అత్యంత పరిశుభ్రంగా ఉండాలి. ఎప్పటికప్పుడు చెత్త తొలిగించాలి. టాయిలెట్లను ప్రతి 2 గంటలకు ఒకసారి

శుభ్రపరచాలి. దీనిపై ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలి. ప్రయాణికులు ఎక్కడా అసౌకర్యానికి గురి కాకూడదు. అన్ని బస్ స్టేషన్లలో తాగునీటి కోసం ఆర్వో ఎ÷-లాంట్లు- ఏర్పాటు- చేయాలి. రూ.30 కోట్లతో చేపట్టిన బస్ స్టేషన్ల మరమ్మతులు, పెయింటింగ్ పనులు ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి కావాలి. అవసరమైన చోట్ల కొత్తగా ఫ్యాన్లు, చైర్లు ఏర్పాటు- చేయాలి. ప్యాసింజర్లకు సహకరించేలా 24 గంటలు ఆర్టీసీ సిబ్బంది బస్ స్టేషన్‌లో అందుబాటు-లో ఉండాలి. రద్దీకి అనుగుణంగా బస్సు సర్వీసులు అదనంగా నడపాల్సి వస్తుండటంతో బస్సులు ఎక్కడా బ్రేక్ డౌన్ కాకుండా చర్యలు తీసుకున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ-ఆర్డనరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులలో మహిళలు రాష్ట్రమంతా ప్రయాణించవచ్చని వివరించారు. వీరికి జీరో ఫేర్ టిక్కెట్ కోసం ఈపోస్ మిషన్లలో సాఫ్ట్‌వేర్ ఆగస్ట్ 14కల్లా అప్డేట్ చేస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి సిబ్బందికి శిక్షణ కూడా పూర్తయ్యిందని వెల్లడించారు. స్త్రీశక్తి పథకాన్ని ముఖ్యమంత్రి ఈనెల 15న మధ్యాహ్నం విజయవాడలోని పండింట్ నెహ్రూ బస్ స్టేషన్‌లో ప్రారంభిస్తారు. మరోవైపు సమీక్షలో ముఖ్యమంత్రి రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లకు అందించే సాయంపైనా అధికారులతో చర్చించారు. ఆటో డ్రైవర్లకు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలతో కలిపి... కొత్త పథకం రూపొందించేందుకు సమగ్రంగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు.

## ఏపీకి సెమీ కండక్టర్ పరిశ్రమ...

## కేంద్రం నిర్ణయంపై సీఎం చంద్రబాబు హర్షం

**న్యూఢిల్లీ,ఆగస్టు 12 (రిపబ్లిక్ న్యూస్) :**

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో ఒక కీలక ముందడుగు పడింది. రాష్ట్రంలో సెమీ కండక్టర్ యూనిట్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. కేంద్ర కేబినెట్ తీసుకున్న ఈ కీలక నిర్ణయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్ర ఎలక్ట్రానిక్స్ తయారీ రంగానికి కొత్త ఊపు వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.వివరాల్లోకి వెళితే, దక్షిణ కొరియాకు చెందిన ప్రముఖ సంస్థ 'అపాక్ట్ కంపెనీ లిమిటెడ్' ఆంధ్రప్రదేశ్‌లో ఈ సెమీ కండక్టర్ యూనిట్‌ను నెలకొల్పనుంది. ఇందుకోసం కంపెనీ సుమారు రూ. 468 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్లాంట్‌లో మొబైల్ ఫోన్లు, సెట్-టాప్ బాక్సులు, ఆటోమోటివ్ ఈసీయూలు, గృహ వినియోగ ఎలక్ట్రానిక్ పరికరాలకు అవసరమైన సెమీ కండక్టర్ చిప్స్‌ను ఉత్పత్తి చేయనున్నారు.కేంద్ర ప్రభుత్వం ఈ యూనిట్‌ను రాష్ట్రానికి కేటాయించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు నేరుగా ఫోన్ చేసి మాట్లాడారు. రాష్ట్రానికి సెమీ కండక్టర్ యూనిట్‌ను మంజూరు చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి తన తరఫున, రాష్ట్ర ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ పరిశ్రమ రాకతో రాష్ట్రంలో సాంకేతిక నైపుణ్యం పెరగడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

# అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలపై సీఎం రేవంత్ దిశానిర్దేశం చేశారు. భారీ వర్షాలపై 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి మంత్రులు, అధికారులకు సూచించిన సీఎం.. రానున్న మూడు రోజులు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్‌తో పాటు వరద ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అకస్మిక వరదలు సంభవించినపుడు ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు అవసరమైన హెలికాప్టర్స్ ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. విద్యుత్ కు సంబంధించి అత్యవసర సమయాల్లో ఉపయోగించుకునేందుకు వీలుగా మొబైల్ ట్రాన్స్‌ఫర్స్ అందుబాటు లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో వరదలపై హైడ్రా అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. స్కూల్స్, కాలేజీలు, ఐటీ- సెక్టార్ ఉద్యోగులకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. భారీ వర్షాల సమయంలో బయటకు రాకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలు, వరదలపై మీడియా ద్వారా సమాచారం చేరవేయాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ సిబ్బందిని అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు ఉన్న జిల్లాలకు ముందే సిబ్బందిని తరలించాలని అన్నారు.ఆయా జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల ఉద్యోగుల సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించేందుకు హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు- చేయాలని రేవంత్ అన్నారు. వైద్యులు అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. హైదరాబాద్‌లో వరద ప్రభావిత ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా చూడాలని స్పష్టం చేశారు. కంట్రోల్ రూమ్ ద్వారా అధికారులను అప్రమత్తం చేయాలని తెలిపారు. భారీ వర్షాలు, రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో సీనియర్ అధికారులను నియమించాలని అన్నారు.

# వాణిజ్య ఒప్పందంపై చర్చలు కొనసాగుతున్నాయి

**న్యూఢిల్లీ,ఆగస్టు 12 (రిపబ్లిక్ న్యూస్) :**

అమెరికా కొన్ని భారతీయ ఉత్పత్తులపై కొత్తగా సుంకాలు విధించినప్పటికీ, ఆ దేశంతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు కొనసాగుతున్నాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. వాణిజ్యం, పెట్టుబడులను పెంచడమే లక్ష్యంగా వాషింగ్టన్‌తో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపింది. ఈ మేరకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద మంగళవారం లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.భారత్ నుంచి ఎగుమతి అయ్యే కొన్ని వస్తువులపై అమెరికా ఆగస్టు 7 నుంచి 25 శాతం సుంకం విధించిందని మంత్రి తెలిపారు. దీనివల్ల అమెరికాకు జరిగే మొత్తం భారత ఎగుమతుల్లో దాదాపు 55 శాతం విలువపై ప్రభావం పడుతుందని అంచనా వేస్తున్నట్లు వివరించారు. అంతేకాకుండా, మరికొన్ని భారతీయ వస్తువులపై ఈ నెల, అంటే ఆగస్టు 27 నుంచి అదనంగా మరో 25 శాతం సుంకాన్ని విధించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే, ఫార్మాస్యూటికల్స్, ఎలక్ట్రానిక్స్ వంటి కీలక రంగాల ఉత్పత్తులపై ఇప్పటివరకు ఎలాంటి అదనపు సుంకాలు విధించలేదని ఆయన స్పష్టం చేశారు.అమెరికా విధించిన సుంకాల వల్ల భారత ఎగుమతులపై, ముఖ్యంగా టెక్స్‌టైల్స్ రంగంపై పడే ప్రభావాన్ని అంచనా వేస్తున్నామని జితిన్ ప్రసాద తెలిపారు. ఉత్పత్తి నాణ్యత, డిమాండ్, ఒప్పందాలు వంటి అనేక అంశాలు ఈ ప్రభావాన్ని నిర్ధారిస్తాయని అన్నారు. ఈ విషయంపై ఎగుమతిదారులు, పారిశ్రామిక వర్గాలతో సహా అన్ని భాగస్వామ్య పక్షాలతో ప్రభుత్వం నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని ఆయన చెప్పారు. రైతులు, కార్మికులు, పారిశ్రామికవేత్తలు, ఎంఎస్ఎంఈల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని హామీ ఇచ్చారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న తాజా సుంకాల నిర్ణయాలను భారత ప్రభుత్వం "అన్యాయమైనవి, అహేతుకమైనవి, సమర్థనీయం కానివి" అని అభివర్ణించింది. "భారతదేశంలోని 140 కోట్ల ప్రజల ఇంధన భద్రతను దృష్టిలో ఉంచుకుని, మార్కెట్ అంశాల ఆధారంగానే మా దిగుమతులు ఉంటాయి. ఈ విషయంలో మా వైఖరిని ఇప్పటికే స్పష్టం చేశాం. అనేక ఇతర దేశాలు కూడా తమ జాతీయ ప్రయోజనాల కోసం చర్యలు తీసుకుంటుంటే... కేవలం భారత్‌పైనే అమెరికా అదనపు సుంకాలు విధించడం అత్యంత దురదృష్టకరం" అని ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది.భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు 2025 మార్చిలో ప్రారంభమయ్యాయి. ఇప్పటివరకు ఐదు విడతల చర్చలు జరగ్గా, చివరిసారిగా జూలై 14 నుంచి 18 వరకు వాషింగ్టన్‌లో సమావేశమయ్యారు.

# ప్రశాంతంగా పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు. ఇదిలావుంటే పులివెందులలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగాయని తెదేపా ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ అన్నారు. జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పులివెందులలో అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు వేశారని చెప్పారు. వైకాపా పాలనలో స్వేచ్ఛగా ఎన్నికలు జరిగిన దాఖలాలు లేవన్నారు.



పులివెందుల, ఒంటిమిట్టలో 11 నామినేషన్‌లు వచ్చాయని, వైకాపాకి 11 లక్కీ నంబర్ అని వ్యాఖ్యానించారు.వైఎస్సార్ జిల్లాలో జరుగుతున్న జడ్పీటీసీ ఉప ఎన్నికల పోలింగ్ రోజున నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డిని పోలీసులు ఈ ఉదయం ముందస్తుగా అరెస్ట్ చేశారు. పులివెందులలోని ఆయన నివాసం వద్ద భారీగా మోహరించిన పోలీసులు, ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు.

# జస్టిస్‌వర్మపై అభిశంసనకు లోక్ సభలో శ్రీకారం

**న్యూఢిల్లీ,ఆగస్టు 12 (రిపబ్లిక్ న్యూస్) :**

భారత న్యాయవ్యవస్థ చరిత్రలో అత్యంత అరుదైన, రాజ్యాంగపరంగా కీలకమైన పరిణామం చోటుచేసుకుంది. అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసన ప్రక్రియకు లోక్‌సభ మంగళవారం శ్రీకారం చుట్టింది. ఆయన అధికారిక నివాసంలో కాలిపోయిన స్థితిలో భారీగా నగదు కట్టలు లభ్యం కావడం ఈ పరిణామాలకు దారితీసింది. ఈ అభిశంసన తీర్మానాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభలో అధికారికంగా చదివి వినిపించారు.ఈ ఏడాది మార్చిలో ఢిల్లీలోని జస్టిస్ వర్మ ప్రభుత్వ నివాసంలో అగ్నిప్రమాదం జరిగినప్పుడు కాలిపోయిన కరెన్సీ నోట్ల కట్టలు బయటపడ్డాయి. ఈ ఘటనపై జరిగిన అంతర్గత న్యాయ విచారణలో, ఆ నగదుపై జస్టిస్ వర్మకు "రహస్య లేదా క్రియాశీలక నియంత్రణ" ఉందని తేలింది. ఈ నివేదిక ఆధారంగా, భారత ప్రధాన న్యాయమూర్తి ఆయనను పదవి నుంచి తొలగించాలని సిఫార్సు చేశారు. దీనిని అనుసరించి, రవిశంకర్ ప్రసాద్‌తో పాటు లోక్‌సభ నుంచి 146 మంది, రాజ్యసభ నుంచి 63 మంది సభ్యులు సంతకాలు చేసిన అభిశంసన తీర్మాన నోటీసును జులై 31న స్పీకర్‌కు అందజేశారు.ఈ తీర్మానంలో ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని భావించి, దానిని చర్చకు స్వీకరిస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. "నిబంధనల ప్రకారం ఈ తీర్మానంలో తగిన బలం ఉందని నేను భావిస్తున్నాను. అందుకే దీనిని స్వీకరించి, ఆరోపణలపై విచారణకు ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నాను" అని ఆయన తెలిపారు. జడ్జిల విచారణ చట్టం-1968 ప్రకారం ఏర్పాటైన ఈ త్రిసభ్య కమిటీలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్ కుమార్, మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మణీంద్ర మోహన్ శ్రీవాస్తవ, కర్ణాటక హైకోర్టు సీనియర్ న్యాయవాది వి.వి. ఆచార్య సభ్యులుగా ఉంటారని స్పీకర్ వెల్లడించారు.

# "స్వాతంత్ర్య పోరాటంలో ఉర్దూ భాష పాత్ర" పై పోటీలు

**రాష్ట్రంలోని 10వ తరగతి ఉర్దూ విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు**

**79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా 13,14తేదీలలో నిర్వహణకు ఏర్పాట్లు**

**రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి**

**అమరావతి ఆగస్టు 12 (రిపబ్లిక్ న్యూస్) :**

"భారత స్వాతంత్ర్య పోరాటంలో ఉర్దూ భాష పాత్ర" అనే అంశంపై రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఉర్దూ పాఠశాలల్లో వ్యాస రచన, వక్తృత్వ పోటీలను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఆగస్టు 15వ తేదీ 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉర్దూ మాధ్యమ పాఠశాలల్లో 10వ తరగతి చదివే విద్యార్థులకు పోటీలను నిర్వహిస్తున్నట్లు మంగళవారం అమరావతి లో విడుదల చేసిన ఒక



ప్రకటనలో మంత్రి పేర్కొన్నారు. ఏపీ ఉర్దూ అకాడమీ నేతృత్వంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ, విద్యా శాఖల సంయుక్త నిర్వహణలో భారత స్వాతంత్ర పోరాటంలో ఉర్దూ భాష పాత్ర అంశంపై పోటీలను 13,14 వ తేదీలలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఆయా జిల్లాల మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులను నోడల్ అధికారులుగా నియమించి పర్యవేక్షణకు ఏర్పాట్లు చేశామన్నారు. రాష్ట్ర రెండవ అధికారిక భాష ఉర్దూను ప్రోత్సహించడానికి, అభివృద్ధి చేయడానికి మైనారిటీ సంక్షేమ శాఖ అమలు చేస్తున్న కార్యాచరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీల నిర్వహణతో భాష అభివృద్ధి చెందడమే కాకుండా, ఉర్దూ మాధ్యమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులలో దేశభక్తి భావాలు కూడా పెంపొందుతాయని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.కుల, మత, ప్రాంతీయ, భాషా భేదాలకు అతీతంగా నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛను స్వాతంత్రోద్యమంలో భారతీయుల ఐక్యతతో కూడిన పోరాటాలే మనందరికీ స్వతంత్ర ఫలాలను అందించాయన్నారు. ఆనాటి స్వాతంత్ర ఉద్యమంలో ఉర్దూ భాష పాత్ర పై వ్యాసరచన, వక్తృత్వపోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు మొదటి, రెండవ, మూడవ బహుమతులను ప్రదానం చేయడం జరుగుతుందని మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

# 31 కార్పొరేషన్లకు చైర్మన్ల నియామకం..

(మొదటి పేజీ తరువాయి)

ఈ పదవుల కేటాయింపులో ప్రభుత్వం బీసీ వర్గాలకు అత్యధిక ప్రాధాన్యం కల్పించింది. మొత్తం 31 పోస్టులలో 17 పదవులను బీసీలకే కేటాయించి సామాజిక న్యాయం పట్ల తమ నిబద్ధతను చాటుకుంది. వీరితో పాటు ఓసీ వర్గానికి 6, ఎస్సీలకు 4, ఎస్టీలకు 1, మైనార్టీలకు 2 చొప్పున పదవులను కేటాయించారు. ఈ నియామకాల ద్వారా అన్ని వర్గాలకు సమ ప్రాతినిధ్యం కల్పించే ప్రయత్నం చేసినట్లు స్పష్టమవుతోంది. మిత్రపక్షాలైన జనసేన, బీజేపీ నేతలకు కూడా ఈ జాబితాలో సముచిత స్థానం కల్పించారు.

1. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సహకార ఆర్థిక సంస్థ: ఆకేపోగు ప్రభాకర్ (కొడుమూరు, టీడీపీ)
2. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు: బాలకోటయ్య (నందిగామ, బహుజన జేఏసీ)
3. ఆంధ్రప్రదేశ్ కమ్మ కార్పొరేషన్: బ్రహ్మం చౌదరి (గురజాల, టీడీపీ)
4. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్: బుచ్చి రామ్ ప్రసాద్ (గుంటూరు వెస్ట్, టీడీపీ)
5. ఆంధ్రప్రదేశ్ ముదలియార్ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్: సీఎస్ త్యాగరాజన్ (చిత్తూరు, టీడీపీ)
6. ఆంధ్రప్రదేశ్ బొందిలి సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్: డి. విక్రమ్ సింగ్ (కర్నూలు, టీడీపీ)
7. హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ (హెచ్ డీపీటీ): దాసరి శ్రీనివాసులు (తిరుపతి, బీజేపీ)
8. ఆంధ్రప్రదేశ్ వడ్డీ అభివృద్ధి కార్పొరేషన్: గుంటసల వెంకటలక్ష్మి (దెందులూరు, జనసేన)
9. ఆంధ్రప్రదేశ్ ఆరెకటిక/కటిక/ఆరే-సూర్యవంశీ సంక్షేమ, అభివృద్ధి సంఘం: హరికృష్ణరావు హనుమంతకరి (తాడిపత్రి, టీడీపీ)
10. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్: కమ్మరి పార్వతి (పాణ్యం, టీడీపీ)
11. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుంచిటి వక్కలిగ, వక్కలిగర, కుంచిటిగ సంక్షేమ, అభివృద్ధి సంఘం: లక్ష్మీనారాయణ (మడకశిర, టీడీపీ)
12. ఆంధ్రప్రదేశ్ నగరాలు సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్: మరుపిల్ల తిరుమలేశ్వరరావు (విజయవాడ వెస్ట్, టీడీపీ)
13. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాల-ఏకరి, వ్యాకుల, నాయనివారు, పాలెగారు, తోలగారి, కవలి సంక్షేమ, అభివృద్ధి సంఘం: నాగేశ్వర నాయుడు కందూరి (రాయచోటి, టీడీపీ)
14. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్బాష/దుదేకుల కార్పొరేషన్: నాగుల్ మీరా కాసునూరి (విజయవాడ వెస్ట్, టీడీపీ)
15. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురకుల, పొందర సంక్షేమ, అభివృద్ధి సంఘం: నరసింహులు దామోదర (నరసన్నపేట, టీడీపీ)
16. ఆంధ్రప్రదేశ్ వికలాంగులు, వృద్ధ పౌరుల సహాయ కార్పొరేషన్: నారాయణ స్వామి (రాప్తాడు, టీడీపీ)
17. ఆంధ్రప్రదేశ్ కనీస వేతన సలహా బోర్డు: పెళ్ళకూరు శ్రీనివాసులు రెడ్డి (కోవూరు, టీడీపీ)
18. మాంసం అభివృద్ధి కార్పొరేషన్: ప్రకాశ్ నాయుడు (సింగనమల, టీడీపీ)
19. తెలుగు మరియు సంస్కృత అకాడమీ: ఆర్. డి. విల్సన్ (నెల్లూరు సిటీ, బీజేపీ)
20. ఆంధ్రప్రదేశ్ సగర/ఉప్పర సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్: ఆర్. వెంకటరమణప్ప (పెనుకొండ, టీడీపీ)
21. ఆంధ్రప్రదేశ్ నాగవంశం సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్: రామనారాయణ రావు ఎరుబోతు (విజయవాడ సెంట్రల్, టీడీపీ)
22. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాళింగ కోమటి/కాళింగ వైశ్య సంక్షేమ, అభివృద్ధి సంఘం: రమేష్ మొదలవలస (ఆమదాలవలస, టీడీపీ)
23. సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ: రవి మందలపు (రాజమండ్రి సిటీ, టీడీపీ)
24. ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక కార్పొరేషన్: రెడ్డి అనంత కుమారి (కొత్తపేట, టీడీపీ)
25. ఆంధ్రప్రదేశ్ బెస్తా సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్: శ్రీధర్ బొమ్మన (సూళ్లూరుపేట, టీడీపీ)
26. ఒంగోలు పట్టణ అభివృద్ధి సంస్థ (ఓయూడీఏ): షేక్ రియాజ్ (ఒంగోలు, జనసేన)
27. జానపద కళలు, సృజనాత్మకత అకాడమీ: శ్రీ వంపూరు గంగులయ్య (పాడేరు, జనసేన)
28. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీరశైవ లింగాయత, లింగబలిజ సంక్షేమ, అభివృద్ధి సంఘం: స్వప్న (అనంతపురం అర్బన్, టీడీపీ)
29. ఆంధ్రప్రదేశ్ కృష్ణ బలిజ/పూసల సహకార ఆర్థిక కార్పొరేషన్: త్రిమూర్తులు గంట (భీమవరం, టీడీపీ)
30. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జంగం సంక్షేమ, అభివృద్ధి సంఘం: వి. చంద్రశేఖర్ (పీలేరు, టీడీపీ)
31. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దాసరి సంక్షేమ, అభివృద్ధి సంఘం: వెంకట రత్నాజీ పొత్నూరు (శృంగవరపుకోట, టీడీపీ)

# దేవనకొండ ఎస్సీ కాలనీ లో డ్రైనేజీలు , రోడ్ల సమస్య పరిష్కరించాలి...





**దేవనకొండ ఆగస్టు 12 (రిపబ్లిక్ న్యూస్) :** దేవనకొండ మండలంలోని ఎస్సీ కాలనీ లో డ్రైనేజీ మురుగునీరు సమస్యలను చేపట్టాలని అదేవిధంగా ఎస్సీ కాలనీ లో అంతర్గత రోడ్ల సమస్యలను పరిష్కరించాలని అదేవిధంగా రహదారుల్లో వెళ్లాలంటే మురుగునీరు డ్రైనేజీ , సరైన రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే ఈ సమస్య పరిష్కరించాలని సిఐటియు మండల కార్యదర్శి అశోక్, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు మహేంద్ర శ్రీనివాసులు డిమాండ్ చేశారు.. అదేవిధంగా గ్రామాల్లో ఉన్నటువంటి రోడ్లు మరమ్మతులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలు డ్రైనేజ్ సమస్య గ్రామాల్లో చాలా ఉందంటూ గ్రామాల్లో ప్రజలు ఇళ్లలో నుంచి బయటికి రావడానికి కూడా లేదని అదేవిధంగా మురుగు నీరు వలన వ్యాధులు ప్రబలి మలేరియా డేన్గో జరాలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు అదే విధంగా గ్రామంలో రోడ్లు మారుమతలు చేపట్టాలని కోరారు గ్రామాల్లో రోడ్లు లేని గ్రామాలకు రోడ్లు వేయాలని డిమాండ్ చేశారు అనంతరం ఈ కార్యక్రమానికి నాయకులు %అ%. చిన్న వీరేందర్ నాయుడు మురళి, హనుమంతు, చిన్న, రవి కృష్ణ, రవితేజ రాము, సూరి, వేణు, గోవర్ధన్,తదితరులు డివైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.



## బిఎస్ఎన్ఎల్ ఉచిత 4 జి సిమ్ మెగా మేళా ..

**జి రమేష్, ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ టెలికాం డిస్ట్రిక్ట్, కర్నూల్.**

**కర్నూలు. ప్రతినిధి ఆగస్టు 12 (రిపబ్లిక్ న్యూస్)**

బిఎస్ఎన్ఎల్ కర్నూలు బిజినెస్ ఏరియా పరిధిలోని అన్ని బిఎస్ఎన్ఎల్ ఆఫీసుల వద్ద గురువారం నాడు అనగా ఆగస్టు 14వ తేదీ ఉచిత 4 జి సిమ్ మెగా మేళా నిర్వహిస్తామని కర్నూలు బిజినెస్ ఏరియా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ శ్రీ జి రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కర్నూలు , నంద్యాల జిల్లాలోని అన్ని మొబైల్ టవర్లను 4 జి టవర్లుగా మార్చామని తెలుపుతూ స్వాతంత్ర దినోత్సవం జరుపుకుంటున్న ఈ ఆగస్టు నెలలో బిఎస్ఎన్ఎల్ ఫ్రీడం ప్లాన్ ను దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ ఆఫర్ కింద కేవలం రూ. 1కే , 30 రోజులు పాటు ప్రతిరోజు 2 జిబి డేటా, అపరిమితమైన కాల్స్ మరియు 100 ఎస్ ఎం ఎస్ లు పొందవచ్చని తెలిపారు. ఇతర ఆపరేటర్ నుండి బిఎస్ఎన్ఎల్ కు పోర్ట్ అయిన వారికి కూడా ఈ ఆఫర్ వర్తిస్తుందని, ఈ ఆఫర్ ఆగస్టు 31వ తేదీ వరకు మాత్రమే ఉంటుందని తెలిపారు. కావున వినియోగదారులు దగ్గర్లో ఉన్న బిఎస్ఎన్ఎల్ ఆఫీసులను, సేవా కేంద్రము లను లేదా రిటైలర్ ను సందర్శించి ఈ ఉచిత ఆఫర్ను పొందగలరని విజ్ఞప్తి చేశారు.




## పన్ను వసూళ్లలో అలసత్వం వహిస్తే చర్యలు

**- నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**కర్నూల్లో ప్రతినిధి ఆగస్టు12(రిపబ్లిక్ న్యూస్)**

నగరపాలకకి ప్రధాన ఆర్థిక వనరైన పన్నుల వసూళ్లలో అధికారులు, సిబ్బంది అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ హెచ్చరించారు. మంగళవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణతో కలిసి రెవెన్యూ అధికారులు, అడ్మిన్ కార్యదర్శులతో పన్ను వసూళ్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. గత ఆర్థిక సంవత్సర ముగిసే నాటికి బకాయిలు ఉన్న ఆస్తి పన్నులను వెంటనే వసూలు చేయాలని, ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం ప్రదర్శించిన సంబంధిత వారిపై చర్యలు తప్పవన్నారు. మొండి బకాయిల జాబితా అధికంగా ఉన్న అధికారులు, అడ్మిన్‌లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అడ్మిన్‌లు సహచర కార్యదర్శులతో కలిసి ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీల వసూళ్లపై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. భౌగోళిక సమాచార వ్యవస్థ ఆధారంగా ఆస్తి పన్నులను క్రమబద్ధీకరించాలని, జాప్యం చేయొద్దని పేర్కొన్నారు. అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ మాట్లాడుతూ.. ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీల మొండి బకాయిలను వెంటనే రాబట్టాలని, మొండిదారులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అయినప్పటికీ స్పందన రాకపోతే చట్టప్రకారం నడుచుకోవాలని అదనపు కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో ఆర్వో వాజిద్, ఆర్ఐ జిఎం శ్రీకాంత్, తిప్పన్న, సుహైల్, రాజు, శివశంకర్, ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.



## కుంకనూరు గ్రామంలో డ్రైనేజీ తాగునీరు సమస్యను పరిష్కరించాలని...

# సచివాలయ కార్యదర్శికి డివైఎఫ్ఐ వినతి...

**దేవనకొండ ఆగస్టు 12 (రిపబ్లిక్ న్యూస్ ):**

డ్రైనేజీలు తాగునీరు సమస్యలు చేపట్టాలనీ తాగునీరు సిసి రోడ్ల సమస్య వలన గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని వాటి పరిష్కారం కోసం పదేపదే అధికారం దృష్టికి తీసుకువచ్చిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఈ మేరకు మంగళవారం నాడు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సచివాలయ కార్యదర్శి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా డివైఎఫ్ఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు వీరేంద్ర నాయుడు మాట్లాడుతూ కుంకునూరు గ్రామం లోని వీధుల్లోని తాగునీరు, డ్రైనేజీ, సిసి రోడ్ల సమస్యలు పరిష్కరించాలని గ్రామీణ వీధుల్లోని రోడ్లమీద నడిచే పరిస్థితి లేదని గుంతల మయంగా చిన్న వర్షానికి మడుగుల వలె నీళ్లు నిలచి నడవలేని పరిస్థితి ఉంటుందని పేర్కొన్నారు మురుగునీరు డ్రైనేజీ సమస్యలు గ్రామాల్లో తీవ్రంగా ఉన్నాయని తెలిపారు వెంటనే గ్రామాల్లో ఉన్నటువంటి రోడ్లు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలు డ్రైనేజ్ సమస్య గ్రామాల్లో తీవ్రంగా ఉందని ఉందంటూ గ్రామాల్లో ప్రజలు తిరగలేని పరిస్థితి ఉందని పేర్కొన్నారు అపరిశుభ్రత వలన మలేరియా డెంగీ తదితరు సీజనల్ వ్యాధులు వస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికే చాలా గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని పేర్కొన్నారు కావున తాగునీరు డ్రైనేజీ సిసి రోడ్ల సమస్యలు పరిష్కరించాలని వారు అనంతరం ఈ కార్యక్రమానికి నాయకులు వీరేంద్ర, నాగరాజు, వీరప్ప ఉరుకుంద, హనుమంతు, హుస్సేన్ తదితరులు డివైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.





# తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు

**నగరపాలక కమిషనర్ కమిషనర్ పి.విశ్వనాథ్ సమీప ప్రాంతాల్లో నీటి వనరులపై అధ్యయనం చేయాలి**

**తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారంపై సమీక్ష**

**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 12 (రిపబ్లిక్ న్యూస్)**

నగరంలో తాగునీటి సమస్య పరిష్కారానికి, రాబోయే మూడు దశాబ్దాల పాటు ఎలాంటి తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజారోగ్య సాంకేతిక, గ్రామీణ తాగునీటి సరఫరా, జలవనరుల శాఖల అధికారులతో పాటు నగరపాలక ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. నగర సమీప ప్రాంతాల్లో ఉన్న నీటి ప్రాజెక్టులు, నదులు, రిజర్వాయర్లకు సంబంధించి నీటి వనరులపై చర్చించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర పరిధి రోజురోజుకు విస్తరిస్తున్న నేపథ్యంలో రాబోయే మూడు దశాబ్దాలను దృష్టిలో ఉంచుకుని తాగునీటి శాశ్వత పరిష్కారానికి ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. అమృత్ 2.0 లో భాగంగా మున్సిపల్, ప్రజారోగ్య సాంకేతిక, గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ, జలవనరుల శాఖలతో అధికారులతో సమన్వయ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా పలు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. తుంగభద్ర నది, హంద్రీ నది, సుంకేసుల రిజర్వాయర్, గోరుకల్లు రిజర్వాయర్‌ల నుండి నీటిని తరలించేందుకు సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసి సమగ్ర నివేదిక రూపొందించామని కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, జలవనరుల శాఖ ఎస్ఈ బాలచంద్ర రెడ్డి, ప్రజారోగ్య సాంకేతిక శాఖ ఆర్.రాంమోహన్ రెడ్డి , గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ డిఎస్ఈ వి.అమల, పి.డబ్లు. ఎన్.ప్రసాద్ రావు, మున్సిపల్ ఎస్ఈ శేషసాయి, ఎంహెచ్ఓ విశ్వేశ్వర్ రెడ్డి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈలు గిరిరాజ్, నరేష్, క్రిష్ణలత, ఏఈ జనార్ధన్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# ప్రతి ఇంటా మువ్వన్నెల జెండా ఎగురవేసి దేశభక్తిని చాటాలి

**1.1 కిలోమీటర్ల పొడవు తిరంగా ప్రదర్శన లో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 12(రిపబ్లిక్ న్యూస్)**

ప్రతి ఇంటా మువ్వన్నెల జెండా ఎగురవేసి దేశభక్తిని చాటి చెప్పాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని సుంకేసుల రోడ్డులో ఉన్న సెయింట్ జోసెఫ్ కళాశాల నుండి కొండారెడ్డి బురుజు వరకు 2,800 మంది సెయింట్ జోసెఫ్ కళాశాల విద్యార్థుల చే 1.1 కిలోమీటర్ల పొడవు గల మువ్వన్నెల జెండా ప్రదర్శనా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. హర్ ఘర్ తిరంగా ప్రదర్శనలో భాగంగా నిర్వాహకులు గ్లోబల్ టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ ఖాజా మాలిక్, సెయింట్ జోసెఫ్ కళాశాల సిబ్బంది, విద్యార్థుల సహకారంతో 1.1 కిలోమీటర్ల పొడవైన జాతీయ జెండాను ప్రదర్శించడం జరుగుతోందన్నారు..ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో దేశభక్తి, జాతీయ సమైక్యత భావాలు కలుగుతాయని కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 15 వ తేదీ వరకు ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. భారతదేశంలో ఇంతకు మునుపు గుజరాత్ రాష్ట్రంలో పొడవైన జాతీయ జెండాను ప్రదర్శించారని, ఇప్పుడు కర్నూలులో అంతకంటే పొడవైన 1.1 కిలోమీటర్ల పొడవు జాతీయ జెండాను ప్రదర్శించి, వరల్డ్ రికార్డ్స్ ఇండియా లో స్థానం సంపాదిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని రికార్డు చేసేందుకు వరల్డ్ రికార్డ్స్అఫ్ ఇండియా కు చెందిన రిప్రజెంటేటివ్ వచ్చారని కలెక్టర్ తెలిపారు. ప్రదర్శనలో మూడు, నాలుగు సంవత్సరాల వయసుగల చిన్న పిల్లలు భారత మాత, సుభాష్ చంద్రబోస్, మహాత్మా గాంధీ,జవహర్ లాల్ నెహ్రూ, స్వామి వివేకానంద,అల్లూరి సీతారామరాజు తదితర స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో పాల్గొని అందరినీ ఆకర్షించారు. ఈ సందర్భంగా ఎన్ సిసి విద్యార్థుల నుండి జిల్లా కలెక్టర్ గౌరవ వందనం స్వీకరించారు. తిరంగా ప్రదర్శనలో జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, ఖాజా మాలిక్ (గ్లోబల్ టౌన్ షిప్ మేనేజింగ్ డైరెక్టర్), పవన్ సోలంకి (వరల్డ్ రికార్డ్స్ ఆఫ్ఇండియా రెప్రజెంటేటివ్), సెయింట్ జోసెఫ్ కళాశాలకు చెందిన డీన్(అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్) శ్రీమతి శారీలు రెడ్డి ప్రిన్సిపల్ శాంత, కళాశాల సిబ్బంది, ఎన్సిసి విద్యార్థులు, సెయింట్ జోసెఫ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.





## ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**- ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు అలపర్తి విద్యాసాగర్**



**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 12(రిపబ్లిక్ న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు అలపర్తి విద్యాసాగర్ అన్నారు. మంగళవారం ఏపీ ఎన్జీవో కర్నూలు జిల్లా అధ్యక్షుడు వెంగళ్ రెడ్డి పదవీ విరమణ సన్మాన సభకు రాష్ట్ర అధ్యక్షుడు అలపర్తి విద్యా సాగర్, డీవీ. రమణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాష్ట్ర ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఉద్యోగుల సమస్యలు అన్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాలయాపన చేయకుండా సమస్యలు పరిష్కరించాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 9 వేల కోట్ల రూపాయలు బకాయిలు తీర్చడం తోపాటు గత ప్రభుత్వంలో పెట్టిన కేసులను కొట్టివేసిందన్నారు. కూటమి ప్రభుత్వం లో ఉద్యోగులు స్వేచ్ఛ వాతావరణంలో విధులు నిర్వహిస్తున్నామని ఆర్థిక పరమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేసి పెండింగ్ లో ఉన్న డీఏ లను ఇవ్వాలని కోరారు.

## ముగిసిన కర్నూలు జిల్లా స్థాయి యోగ పోటీలు

**- ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించిన ఇండస్ పాఠశాల క్రీడాకారులు**

**- రెండవ స్థానం సాధించిన కేశవరెడ్డి పాఠశాల విద్యార్థులు.**

**- మూడో స్థానంలో నిలిచిన ఆదోని క్రీడాకారులు**





**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 12(రిపబ్లిక్ న్యూస్)**కర్నూలు జిల్లా యోగా సంఘం ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహించిన కర్నూలు జిల్లా స్థాయి యోగా పోటీలు మంగళవారంతో ముగిసినట్లు జిల్లా యోగా సంఘం అధ్యక్ష కార్యదర్శులు అవినాష్ శెట్టి, ముని స్వామి లు తెలిపారు. ఈ పోటీలలో 65 పాయింట్లుతో ఇండస్ పాఠశాల క్రీడాకారులు ఓవరాల్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకోగా,60 పాయింట్లుతో వెంకటరమణ కాలనీలోని కేశవరెడ్డి పాఠశాల నిలువగా,50 పాయింట్స్ తో మూడో స్థానంలో ఆదోని క్రీడాకారులు నిలిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కర్నూలు అవుట్డోర్ స్టేడియంలో ఏర్పాటుచేసిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర యోగ సంఘం ఛైర్మెన్ దండు లక్ష్మీకాంత్ రెడ్డి,జిల్లా యోగ సంఘం ఉపాధ్యక్షుడు సాయి కృష్ణ, ఛాంపియన్షిప్ డైరెక్టర్ శ్రీనివాసులు ముఖ్య అతిధులుగా హాజరై బహుమతులను ప్రధానం చేశారు. క్రీడాకారులు గెలుపు ఓటమి లను సమానంగా స్వీకరించి రాష్ట్రస్థాయి పోటీల్లో క్రమశిక్షణతో పాల్గొని విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో జిల్లా యోగ సంఘం సభ్యులు లోకేష్,శేష పని, అక్బర్, కేశవ,విశ్వతేజ,పద్మలత, లలనప్రియ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవ కార్యక్రమాల్లో ముందుండాలి

**-నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ పిలుపు**

**- మున్సిపల్ కార్మికులకు కేపియస్ రెయిన్ కోట్స్ పంపిణీ**

**కర్నూలు ఆగస్టు 1 2(రిపబ్లిక్ న్యూస్)**

సమాజాభివృద్ధికి తమ వంతు బాధ్యతగా స్వచ్ఛంద సంస్థలు ముందుండాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పిలుపునిచ్చారు. మంగళవారం అశోక్ నగర్ నీటి శుద్ధి కేంద్రంలో కర్నూలు ప్రగతి సమితి (కేపియస్) వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష అధ్వర్యంలో నాన్ పబ్లిక్ హెల్త్ కార్మికులకు కమిషనర్ చేతుల మీదుగా రెయిన్ కోట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఇటీవల సంతోష్ నగర్ 1200 ఎంఎం పైప్‌లైన్ మరమ్మత్తులకు గురైన సమయంలో వానని సైతం లెక్కచేయకుండా రాత్రింబవళ్లు కార్పొరేషన్ సిబ్బంది కష్టపడ్డారన్నారు. తమ సిబ్బంది పనితనాన్ని గుర్తించి కేపియస్ స్వచ్ఛంద సంస్థ కార్మికులకు రెయిన్ కోట్స్ ఇవ్వడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్మికుల కష్టానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తామన్నారు. ఇదేవిధంగా ఇటువంటి కార్యక్రమాలను భవిష్యత్తులో మరిన్ని చేపట్టాలని, కేపియస్‌కు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని కమిషనర్ పేర్కొన్నారు. కేపియస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష మాట్లాడుతూ.. కొన్ని సంవత్సరాల నుండి సమాజాభివృద్ధికి తమ వంతు బాధ్యతగా అనేక సేవ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. మున్ముందు మరిన్ని కార్యక్రమాలను చేపట్టేందుకు ముందు ఉంటామని, ఇందుకు అందరి సహాయ సహకారాలు ఉండాలని కోరారు. కార్యక్రమంలో డిఈఈ గిరిరాజ్, నరేష్, ఏఈ జనార్ధన్, కేపియస్ సభ్యులు హరినాథ్ గౌడ్, శ్రీనివాసులు, కార్మిక నాయకులు మనోహర్, వెంకటేశ్వర్లు, సమీర్, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీటౌన్ సిఐను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు




**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 12)** కర్నూలు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ పెనుగొండ శేషయ్య చేసిన సామాజిక సేవలను గుర్తించి ఢిల్లీ లో హెచ్ డి సి ఏ సంస్థ ప్రతినిధులైన సీఈవో కవిత బజాజ్ గారి చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ ను తీసుకున్న%శీ%దుకు గాను ఈరోజు సీఐ శేషయ్య నీ మర్యాదపూర్వకంగా కలిసిన శాలువా పుష్పగుచ్ఛంతో సన్మానించిన ఎమ్మార్పీఎస్ నగర అధ్యక్షులు చందు మాదిగ, రంగా మహేంద్ర సమాజానికి ఇలాంటి ఎన్నో సేవలను చేయాలని ఇంకా ఎన్నో గౌరవ ప్రదమైన అవార్డులు మరియు పదవులు అధిరోహించాలని కర్నూల్ త్రీ టౌన్ సిఐగా వచ్చినప్పటి నుండి ఎంతో కఠినమైన సవాళ్లను ఎదుర్కొంటూ కూడా సమాజం పట్ల ఉన్న బాధ్యతతో సేవలు కొనసాగిస్తూ ఫ్రెండ్లీ సి ఐ గా ప్రజాల మన్నలను పొందుతూ యువతకు స్ఫూర్తిదాయకంగా ఉన్నారని ఎమ్మార్పీఎస్ నగర్ అధ్యక్షులు చందు మాదిగ అన్నారు

# రాష్ట్ర వీరసేవ లింగాయత కార్పొరేషన్ చైర్మన్ గా తుల్జాపూర్ స్వప్న

**అనంతపురం సంక్షేమం, ఆగస్టు 12, (రిపబ్లిక్ న్యూస్):** తెలుగుదేశం పార్టీ బిసి వర్గాల పక్షపాతి అని మరోసారి రుజువైందని తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న తెలిపారు. కూటమి ప్రభుత్వం నేడు ప్రకటించిన కార్పొరేషన్ చైర్మన్ ల జాబితాలో వీరశైవ లింగాయత, లింగ బలిజ ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ చైర్మన్ గా
స్వప్న ను నియమించింది. కార్పొరేషన్ చైర్మన్ గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, హోమ్ మంత్రి అనిత, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కి స్వప్న ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తనకిచ్చిన బాధ్యత పార్టీ ప్రజల సహకారంతో సమర్ధవంతంగా నిర్వహిస్తానని ఈ సందర్భంగా స్వప్న తెలియజేశారు.?



# వైసీపీకి బారిషాక్ టిడిపిలోకి 50 కుటుంబాలు చేరిక




**ఓర్వకల్లు ప్రతినిధి, ఆగస్టు 12,(రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామానికి చెందిన కొట్టాల తులసి రెడ్డి, బెంగళూరు మద్దయ్య, బోరెల్లి శ్రీనివాసులతో పాటు 50 కుటుంబాలు టిడిపి సీనియర్ నాయకులు నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి గౌర వెంకటరెడ్డి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి యువ నాయకులు గౌరు జనార్దన్ రెడ్డి సమక్షంలో వైసిపి నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు, వీరందరికీ గౌరు చరిత గౌరు వెంకటరెడ్డి దంపతులు టిడిపి కండువాలు కప్పిపార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు టిడిపిలో చేరిన వారిలో హబీబ్ ఖాన్, గారిమల్ల శ్రీనివాసులు, కురువ లక్ష్మన్న, గొల్ల కిరణ్, నాయుడు, వెంకటేశ్వర్లు కురవ లింగన్న, మధు, రామాంజనేయులు కురువ సురేష్ కొత్తూరు జహంగీర్, తెలుగు వీరేష్, పింజరి గోకారి రఫీ గని మియ తదితరులు ఉన్నారు ఈ కార్యక్రమంలో నన్నూరు గ్రామానికి చెందిన ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు తాజా చేరికలతో నన్నూరు టిడిపిలో భారీ జోష్ వచ్చిందని, గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని గౌరుచరిత్ర రెడ్డి గౌరు వెంకటరెడ్డి సూచించారు

# వైభవంగా రాఘవేంద్ర స్వామి ఉత్సవ విగ్రహ ఊరేగింపు




**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 12, (రిపబ్లిక్ న్యూస్):** నగరంలో మంత్రాలయ రాఘవేంద్ర స్వామి 354 ఆరాధన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. నగరంలోని మొదటి రోడ్డు రాఘవేంద్ర స్వామి మఠంలో మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి. స్వామివారిని ప్రత్యేకమైన పూల మాలలతో అలంకరించారు. ఈ సందర్భంగా స్వామివారి బృందావనానికి ప్రత్యేక అలంకరణ విశేష పూజ కైంకర్యాలు నిర్వహించారు. మహా మంగళ హారతి నివేదా అనంతరం భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది. ప్రత్యేక పూజలు అంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని అతనిపై ఉంచి ఊరేగింపు నిర్వహించారు. స్వామి రథం ముందు మహిళల కోలాటం ఆడుతూ చిన్నారులు భరతనాట్ అప్రదర్శం చేస్తూ సాగారు. ఓం సంగీత నృత్య కోలాట శిక్షణ సంస్థ అధ్యక్షురాలు దేవరకొండ కౌసల్య ఆధ్వర్యంలో సాంస్కృతి కార్యక్రమాలు జరిగాయి. రథోత్సవం అనంతరం అన్నదాన సంతర్పణ చేశారు. రథోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రాఘవేంద్ర స్వామి కృపకు పాత్రులు అయ్యారు.



# యువతలో ఎచ్ ఐ వి , ఎయిడ్స్ పై అవగాహన పెంచాలి

## డి యం హెచ్ ఓ. డా.ఈ.బీ దేవి

**అనంతపురం ఆరోగ్యం, ఆగస్టు 12, (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో సమగ్ర ఐ ఈ సి ప్రచార కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ.బి.దేవి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ డి ఎం హెచ్ ఓ ఆఫీసు వద్ద ప్రారంభమై తెలుగు తల్లి విగ్రహం మీదుగా అంబేద్కర్ సర్కిల్ మరియు జడ్జి బంగాళా మీదుగా తిరిగి డి ఎం హెచ్ ఓ ఆఫీసు వరకు జరిగింది.
ర్యాలీ ప్రారంభిస్తూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ.బి.దేవి మాట్లాడుతూ... ఈ సమగ్ర ఐ ఈ సి ప్రచార కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన గ్రామాల్లో రెండు నెలల పాటు జరుగుతుందని, ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 400 స్కూల్స్ 80 కి పైగా కాలేజీలలో హెచ్ఐవి, హెచ్ఐవిసుఖ వ్యాధుల నియంత్రణ , మాదకద్రవ్యాల (డ్రగ్స్) వినియోగం వల్ల కలిగే చెడు ప్రభావం పై ప్రజలకు ముఖ్యంగా యువతకు




అవగాహన కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు.
ఈ సందర్భంగా జిల్లా లెప్రసి, ఎయిడ్స్ , క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమ ఉద్దేశ్యాలను వివరించారు. హెచ్ఐవి సంక్రమించే మార్గాల పట్ల అవగాహన కల్పించటం, హెచ్ఐవి,ఎయిడ్స్ చట్టం 2017 పట్ల అవగాహన కల్పించటం, హెచ్ఐవి సోకే అవకాశం ఉన్న వర్గాలను హెచ్ఐవి పరీక్షలు చేయించుకునే లాగ ప్రోత్సహించటం, సుఖవ్యాధుల పట్ల అవగాహన, కండోమ్ (నిరోధ్) వాడకం వల్ల ఉపయోగాలు తెలియచేయటం,
హెచ్.ఐ.వి. తో జీవిస్తున్న వారి పట్ల వివక్షను రూపుమాపటం వంటి ఉద్దేశ్యాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అవగాహన కల్పించేందుకు ఉద్దేశించిన పోస్టర్లను డి ఎం హెచ్ ఓ, ఇతర అధికారులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మలేరియా అధికారి ఓబులు , ఎయిడ్స్ నియంత్రణ విభాగం క్లస్టర్ సూపర్వైజర్ జీ. వి.రమణ, మురళి మోహన్, ఆర్ ఐ డి ఎస్,లింక్ వర్కర్ రమేష్,అనంత నెట్వర్క్ సిబ్బంది, టి ఐ- ఎన్ జి ఓ మేనేజర్లు నరేష్,మహేష్,శ్రీనివాసరెడ్డి, జగన్మోహన్ రెడ్డి, రమేష్, నీలకంఠ ఎన్ జి ఓ సిబ్బంది అనిల్, కిరణ్, నూర్ అహ్మద్, లోకేష్,సుధాకర్,రాధ, ఆర్ ఐ డి ఎస్, హ్యాండ్స్,ప్రగతి మహిళా మండలి, మాస్ ఎడ్యుకేషన్ సిబ్బంది, శ్రీ సత్య సాయి జూనియర్ కాలేజీ విద్యార్థినులు పాల్గొన్నారు.

# రామ్ నగర్, నాయక్ నగర్లలో రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించండి

**ఢిల్లీలో రైల్వే మంత్రి సోమన్నకు ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి -వాహనదారులు, ప్రజల సమస్యల్ని పరిష్కరించాలని కోరిన దగ్గుపాటి**

**సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి సోమన్న - కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామిని కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి**





**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 12, (రిపబ్లిక్ న్యూస్):** నగరంలోని రామ్ నగర్, నాయక్ నగర్ లోని రైల్వే లైన్ క్రాస్ వద్ద అండర్ పాస్ బ్రిడ్జిలను నిర్మించాలని రైల్వే మంత్రి సోమన్నకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో పర్యటనలో భాగంగా రెండవ రోజు ఆయన రైల్వే మంత్రి సోమన్నను ఎంపీ అంబికా, సహచర ఎమ్మెల్యేలతో కలిసి దగ్గుపాటి కలిశారు. ఈ సందర్భంగా రామ్ నగర్, నాయక్ నగర్ లో రైల్వే లైన్ క్రాసింగ్ వద్ద ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి వివరించారు. రామ్ నగర్ లో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించినప్పటికీ.. ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందన్నారు. సమీప కాలనీల ప్రజలు వెళ్లాలన్నా బ్రిడ్జి చుట్టి రావాల్సి వస్తోందని.. దీని వలన అదనంగా ట్రాఫిక్ సమస్య వస్తోందన్నారు. ప్రభుత్వాసుపత్రితో పాటు రామ్ నగర్, మారుతీ నగర్, అరవింద్ నగర్, కొవ్వూరు నగర్ వంటి ప్రాంతాలకు వెళ్లి వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందుకే ఇక్కడ అండర్ పాస్ బ్రిడ్జి ఏర్పాటు చేస్తే.. ట్రాఫిక్ సమస్యతో పాటు ప్రజల ఇబ్బందులు కూడా తీరుతాయన్నారు. అలాగే నాయక్ నగర్ రైల్వే లైన్ క్రాసింగ్ వద్ద ఎలాంటి బ్రిడ్జి సౌకర్యం లేదన్నారు. ఇక్కడ ప్రసన్నాయపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో ఉండటం వలన.. గేటు పడిన ప్రతిసారి పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోతున్నాయన్నారు. దీని వలన ప్రజలు, వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. అందుకే ఈ రెండు అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణానికి అమోద ముద్ర వేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై రైల్వే మంత్రి సోమన్న సానుకూలంగా స్పందించారు. అన్ని అంశాలు రైల్వే అధికారుల ద్వారా నివేదిక తెప్పించుకుంటానని ఎమ్మెల్యే దగ్గుపాటికి హామీ ఇచ్చారు. అనంతరం కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామిని కూడా ఎమ్మెల్యే దగ్గుపాటి కలిశారు. తదితర ఎమ్మెల్యేలతో కలిసి జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించి చర్చించారు. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ ప్రాంతాలకు అత్యంత అనువుగా రవాణా మార్గం ఉందని ఇక్కడ పరిశ్రమల స్థాపనకు భూములు కూడా ఎక్కువగా ఉన్నాయని వివరించారు. దీనిపై పరిశీలిస్తామని కేంద్ర మంత్రి కుమారస్వామి హామీ ఇచ్చారు.

# జిల్లాలో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం ఘనంగా ప్రారంభం




## జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహెూర్

**అనంతపురం ఆరోగ్యం, ఆగస్టు 12, (రిపబ్లిక్ న్యూస్):** జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహెూర్ సెయింట్ అగస్టీన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, రెవెన్యూ కాలనీ, అనంతపురం నందు లాంఛనంగా ప్రారంభించడమైనది. ఈ సందర్భంగా 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఉచితంగా ఆల్బెండజోల్ 400 ఎం జి మాత్రలు పంపిణీ చేయడం జరిగింది. జిల్లాలో మొత్తం 5,99,852 మంది పిల్లలను ఈ కార్యక్రమం ద్వారా లక్ష్యంగా పెట్టుకొని 585364 ( 97.58 శాతం )మంది పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్ అందించడమైనది. అసిస్టెంట్ కలెక్టర్ ఈ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ ఈ టాబ్లెట్ నోటి ద్వారా నమిలి చప్పరించి తీసుకోవడం ద్వారా పిల్లలలో కడుపులో ఉండే నులి పురుగులను నిర్మూలించడం, రక్తహీనత, బలహీనత, ఎదుగుదల లోపాలను నివారించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు వంటి 4,750 కి పైగా కేంద్రాలలో ఈరోజు మాత్రలు పంపిణీ చేస్తున్నారన్నారు. మాత్ర తీసుకోని పిల్లలకు మాప్-అప్ రౌండ్ ద్వారా తిరిగి



ఈనెల 20వ తారీకు నాడు పంపిణీ చేయడం జరుగుతుంది. వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా ఈ బి దేవి మాట్లాడుతూ జిల్లా లోని 1 సంవత్సరము వయసు ఉన్న పిల్లలు నుండి 19 సంవత్సరాల వయసు పిల్లలు అందరికి ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుందని , ఆరోగ్యశాఖ సిబ్బంది మాత్ర వేసుకున్న తర్వాత ఏదైనా దుష్ప్రభావం కలిగితే సమీప ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమం అనంతరం వైద్యాధికారి గణాంకాలను ఈ రోజు కార్యక్రమం అనంతరం అప్డేట్ చేయాలని ఆదేశించారు. జిల్లా కార్యక్రమ నిర్వహణ అధికారి డా. జి.నారాయణస్వామి, మాట్లాడుతూ పిల్లలందరూ ప్రతి రోజు శారీరక వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ మంచి ఆహారపు అలవాట్లను,వ్యాయామాలను అలవర్చుకోవాలన్నారు.
అలాగే విద్యార్థుల చేత చేతుల పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ఎన్ డి డి నోడల్ అధికారులు డా. నరేష్ (ఏ బి డి ఎమ్), డా. నాగేంద్ర (ఎమ్ సి హెచ్ పిల్లలందరూ ఆరు నెలలకు ఒకసారి ఈ ఆల్బెండజోల్ మాత్ర వేసుకోవడం ద్వారా నులిపురుగుల నిర్మూలనతో పాటు మంచి ఆరోగ్యం, చదువు పట్ల శ్రద్ధ, ఏకాగ్రత పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సి హెచ్ సుజాత, కరస్పాండెంట్ సిస్టర్ మేరీ, ఎం ఈ ఓ వెంకటస్వామి, యు పి హెచ్ సి-ఎం ఓ రోహిత్ నాయుడు మరియు డెమో త్యాగరాజు , ఆరోగ్య విద్యా అధికారి గంగాధర్,సిబ్బంది ఇన్చార్జి ఎం హెచ్ ఓ రంగస్వామి, డి ఈ ఐ సి-ఎం ఓ జగదీష్, మేనేజర్ డి.రజిత , సైకాలజిస్ట్ సుందర్ రావు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల రోజున పరేడ్ సమర్ధవంతంగా నిర్వహించండి

**సాయుధ పోలీసు బలగాల పరేడ్ సాధనను పరిశీలించిన జిల్లా ఎస్పీ జగదీష్ ఐపీఎస్**

**అనంతపురం క్రైమ్, ఆగస్టు 12, (రిపబ్లిక్ న్యూస్):** పోలీస్ పరేడ్ మైదానంలో ఆగస్టు 15 వ తేదీన నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పరేడ్ ను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్ ఆదేశించారు. పంద్రాగస్టు రోజున నిర్వహించే పరేడ్ కోసం పోలీసు సాయుధ బలగాలు స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో సాధన చేస్తున్నాయి. జిల్లా ఎస్పీ సాయుధ బలగాల పరేడ్ సాధనను మంగళవారం తనిఖీ చేశారు. ముందుగా సాయుధ బలగాల నుండీ గౌరవ వందనం స్వీకరించారు. ఆతర్వాత పరేడ్ పరిశీలన వాహనంపై వెళ్లి సాయుధ బలగాలను నిశితంగా పరిశీలించారు. పంద్రాగస్టు రోజున సమర్థవంతంగా పరేడ్ నిర్వహించేందుకు



అవసరమైన మెళకువలు, సూచనలు చేశారు. ఏ.ఆర్ సాయుధ పోలీసు బలగాలతో పాటు డాగ్ స్క్వాడ్ మరియు ఎన్ సి సి విద్యార్థులు సాధన చేశారు. జాతీయ సమైక్యత, దేశభక్తి భావం వెల్లువిరిసేలా, నలుదిశలా వ్యాపించేలా పరేడ్ నిర్వహించాలని జిల్లా ఎస్పీ గారు పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీతో పాటు ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఆర్ ఎస్ ఐ లు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజా రిపబ్లిక్



## స్వప్నాల నుంచి సాకారం

# అభివృద్ధి పథంలో జగయ్యపేట

### రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు 12 (రిపబ్లిక్ న్యూస్)**

జగ్గయ్యపేట మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో ప్రజలు ఏళ్ల తరబడి కలగన్న రోడ్ నిర్మాణం ఇప్పుడు సాకారమవు తోంది. ?7 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ రోడ్ పనుల శంకుస్థాపన కార్యక్రమం ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) చేతుల మీదగా ఈరోజు ఘనంగా జరిగింది. ఈ పనులు 15వ ఫైనాన్స్ నిధుల సహాయంతో అమలు కానున్నాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, 7వ వార్డు కౌన్సిలర్ పూసాల సీతారావమ్మ, స్థానిక కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ "ఏళ్ల తరబడి ప్రజలు ఎదురుచూస్తున్న రోడ్ పనులు ఇవాళ ప్రారంభం కావడం నాకు ఎంతో ఆనందం గా ఉంది. ఇది ప్రజల సౌకర్యం కోసం మొదలైన అభివృద్ధి యాత్రలో మరో ముఖ్యమైన అడుగు. వర్షాకాల సమస్యలు తగ్గి రాకపోకలు సులభతరం అవుతాయి. ఇంకా అవసరమైన పనులు త్వరలో చేపడతాం" అన్నారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ "గత 40 ఏళ్ల మున్సిపాలిటీ చరిత్రలో ఇంత స్థాయిలో పనులు, నిధులు మంజూరైన సందర్భం ఇదే మొదటిసారి. ఇది



రాష్ట్రానికి పట్టణానికి ఉన్న ఉత్తమ నాయ కత్వం వలన సాధ్యమైంది. ఇది నిజంగా ప్రజల ప్రభుత్వమని నిరూపిస్తోంది" అన్నారు. కౌన్సిలర్ పూసాల సీతారావమ్మ మాట్లాడుతూ "మన వార్డు ప్రజలు ఈ రోడ్ కోసం ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూశారు. ఈ రోజు ఆ కల నిజమైంది. ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్, నా పట్ల ప్రజలకు గౌరవం, నమ్మకం రెట్టింపయింది. అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు" అన్నారు. స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ "ఇన్నేళ్లుగా ఎదురుచూసిన రోడ్ ఈ రోజు ప్రారంభం కావడం పండుగ వంటిదే. ఎమ్మెల్యే, చైర్మన్, కౌన్సిలర్ కి మనస్ఫూ ర్తిగా ధన్యవాదాలు" అన్నారు. సందర్శనలో భాగంగా ఎమ్మెల్యే ప్రజలతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకొని త్వరితగతిన పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చేనేతలకు చేయూతనిచ్చిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు 12 (రిపబ్లిక్ న్యూస్)**

చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేసినందుకు జగ్గయ్యపేట పట్టణంలో 18 వ వార్డు మార్కండేయ బజారు నందు శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో చేనేత కార్మికులతో కలిసి ఎమ్మెల్యే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి డబల్ ఇంజను ప్రభుత్వం ఎన్నికల హామీనీ ప్రతి ఒక్కటీ నెరవేరుస్తున్నారన్నారు. రాష్ట్రంలో 97 వేల మంది చేనేత కార్మికులకు కావలసిన వస్తువులు, ఉచిత కరెంటు, మగ్గాలు, నూలు అందిస్తున్నా రన్నారు. టెక్స్టైల్స్, ప్రాజెక్ట్స్ ప్రారంభించి చేనేత జౌళి పరిశ్రమలకు ప్రాణం పోశారు. చేనేత ముద్ర కింద లోన్స్,



డ్వాక్రా మహిళలకు రుణాలు ఇవ్వడమే కూటమి ప్రభుత్వం ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. 50 ఏళ్లకు పెన్షన్, చేనేత కార్మికులకు మొట్టమొదటగా అభివృద్ధి పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మాత్రమే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కౌన్సిలర్ సంగేపు బుజ్జిబాబు, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పున్న ఉపేంద్ర, పొట్టబత్తిన గంగాధర్, కర్నాటి రమేష్, భారత లక్ష్మీనారాయణ, యాపిల్ శ్రీను, రెబ్బ






శ్రీను, సంగేపు వెంకన్న, షేక్ మదార్ తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్‌కు విలువైన మానవ వనరులు కీలకం

**- విద్యార్థుల మేధస్సు వికసించేలా ప్రోత్సహించాలి - సృజనాత్మక ఆలోచనలు చేసేలా అవకాశాలు సృష్టించాలి**

**- సమస్య పరిష్కార నైపుణ్యాలూ పెంపొందించడం ముఖ్యం - హ్యూమన్ క్యాపిటల్ ఫర్ వికసిత్ భారత్ వర్క్‌షాప్‌లో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు 12 (రిపబ్లిక్ న్యూస్)**

వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారానికి అద్భుత మేధో సంపత్తితో పాటు విలువైన మానవ వనరులు కీలకమని. ఈ నేపథ్యంలో భావి భారత పౌరులైన చిన్నారుల సమగ్రాభి వృద్ధికి సరైన ప్రణాళికలతో సమష్టి కృషి అవసరమని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అన్నారు.

బుధవారం నగరంలోని మేరీస్ స్టెల్లా కళాశాల సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో హ్యూమన్ క్యాపిటల్ ఫర్ వికసిత్ భారత్ (స్కూలింగ్: బిల్డింగ్ బ్లాక్స్) పై ఒకరోజు వర్క్‌షాప్ జరిగింది. సమన్వయ శాఖల అధికారులు, మండల విద్యాధి కారులు, క్లస్టర్ ప్రధానోపాధ్యా యులు తదితరులు హాజరైన ఈ వర్క్‌షాప్‌నకు కలెక్టర్ లక్ష్మీశ హాజరై వికసిత్ భారత్ లక్ష్యాల ను చేరుకునేందుకు భవిష్యత్తు అవసరాలకు తగిన విధంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. 2047 నాటికి భారతదేశాన్ని పూర్తిగా అభివృద్ధి చెందిన దేశంగా ప్రపంచం ముందు నిలబెట్టాలనే గొప్ప లక్ష్యంతో రూపొందిన వికసిత్ భారత్ దార్శనికత లక్ష్యాలను సాధించేందుకు అన్ని రంగాల్లోనూ సమగ్రాభివృద్ధి




అవసరమని. మనం ఏది సాధించాలన్నా సమర్థమైన మానవ వనరులే కీలకమని. ఈ నేపథ్యంలో మనం ఇప్పుడు అమలు చేస్తున్న విద్యా ప్రణాళి కలకు కొత్త అంశాలను జోడిస్తూ ముందుకెళ్లాల్సిన అవసరముం దన్నారు. ఇందులో భాగంగా పాఠశాల విద్యా ప్రణాళికలను బలోపేతం చేసేందుకు చర్చల ద్వారా వినూత్న ఆలోచనలతో స్థానికంగా అమలుచేయగల వ్యూహాలను రూపొందించేం దుకు ఈ వర్క్‌షాప్‌ను నిర్వహిం చినట్లు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా వచ్చిన మెరుగైన ఆలోచనలతో నివేది కను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ ఆలోచనలే అత్యుత్తమ విధానాల రూపకల్పనకు ఉపయోగపడతాయన్నారు. క్వాంటం వ్యాలీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, కొత్త తరం అంతరిక్ష సాంకేతికత. ఇలా ప్రపంచ విజ్ఞానం వడివడిగా ముందుకెళ్తున్న నేపథ్యంలో అందుకు తగ్గట్లు విద్యార్థులను సన్నద్ధం చేయాల్సిన అవసర ముందన్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను సమర్థవం తంగా ఎదుర్కొనేందుకు, సమస్యలకు కొత్త పరిష్కారా లను ఆవిష్కరించేందుకు విద్యార్థుల్లో అప్లికేషన్‌తో సమస్య పరిష్కార నైపుణ్యాలు పెంపొందించాల్సిన అవసర ముందన్నారు. శారీరకంగానే కాకుండా మానసికంగానూ దృఢంగా ఉండేలా సహపాఠ్య ప్రణాళికలను అమలుచేయాల న్నారు. వర్క్‌షాప్‌లో భాగంగా పాఠశాల స్థాయిలో ప్రస్తుత సవాళ్లు, కమ్యూనిటీ భాగ స్వామ్యం, సమానత, మౌలిక వసతుల కల్పన, ఉపాధ్యాయు లకు నైపుణ్యాలు పెంపు, డిజిటల్ పాఠ్య ప్రణాళిక, సమాచార సాంకేతిక వినియో గంపై బృంద చర్చలు జరిగాయి. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో కె.కన్నమనాయుడు, డీఈవో యూవీ సుబ్బారావు, సమగ్రశిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి.మహేశ్వరరావు, స్త్రీ శిశు సంక్షేమం, సాధికారత అధికారి షేక్ రుక్సానా సుల్తానా బేగం తదితరులు పాల్గొన్నారు.

# పీ4తో చేయందించి చేయూతనిస్తాం

**- గివ్ బ్యాక్ టు సొసైటీ స్ఫూర్తితో ముందుకొస్తున్న మార్గదర్శులు**

**- కార్యక్రమంలో భాగస్వాములైన గాయత్రీ వొడా టెక్, కృష్ణా ఇంజనీరింగ్ వర్క్స్, డెవీ న్యూ లైఫ్**

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు 12 (రిపబ్లిక్ న్యూస్)**

సమాజాన్ని పేదరికం నుంచి దూరం చేయాలనే గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రారంభించిన పీ4 విధానంలో తామూ భాగమవుతామని గాయత్రీ వొడా టెక్, కృష్ణా ఇంజనీరింగ్ వర్క్స్, డెవీ న్యూ లైఫ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థల నిర్వాహకులుముందుకొచ్చారు. ఈ మేరకు కలెక్టర్ డా. జి.లక్ష్మీశకు తమ ఆసక్తిని తెలియజేశారు. పీ4 విధానం గురించి తెలుసుకున్న గాయత్రీ వొడా టెక్, కృష్ణా ఇంజనీరింగ్ వర్క్స్, డెవీ న్యూ లైఫ్ నిర్వాహకులు మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశతో సమావేశమయ్యారు. గాయత్రీ వొడా టెక్ నిర్వాహకులు జి.వరప్రసాద్. తాను భవానీపురం ప్రాంతం హెచ్‌బీ కాలనీలోని 113 బంగారు కుటుంబాలకు మార్గదర్శిగా వ్యవహరిస్తానని వివరించారు. అదేవిధంగా కృష్ణా ఇంజనీరింగ్ వర్క్స్ యజమాని బి.రాజశేఖర్ ఎనికేపాడులో



149 కుటుంబా లను దత్తత తీసుకునేందుకు ముందుకొచ్చారు. డెవీ న్యూ లైఫ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ అమిత్ జిందాల్ 37 కుటుంబా లను దత్తత తీసుకొని ఆ కుటుంబాలకు అన్ని విధాలా చేయూతనిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర సాకారం దిశగా ప్రయాణం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా 2029 నాటికి శూన్య పేదరికం లక్ష్యంగా పీ4 విధానాన్ని తేవడం జరిగిందన్నారు. బంగారు కుటుంబాలకు కాస్త చేయందిస్తే చాలు. ఆ ఆసరాతో వారి కుటుంబాల్లో వెలుగులు నిండుతాయనే ఉద్దేశంతో చాలామంది వ్యక్తులు, సంస్థలు స్పందించి మార్గదర్శులుగా చేరుతున్నారన్నారు. జిల్లాలో ఇప్పటికే 4,669 మంది మార్గదర్శులు 37,780 కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు వివరించారు. పేదలు ఎప్పటికీ పేదలుగానే ఉండిపోకుండా వారూ అన్ని విధాలా ఎదిగి మనతో పాటు నడిస్తే ఆ ఆనందానికి వెలకట్టలేమని. బంగారు కుటుంబాల అవసరాలకు అనుగుణంగా పిల్లలకు నాణ్యమైన విద్య, నైపుణ్యాభి వృద్ధి, స్వయం ఉపాధి అవకాశాలు, వైద్య సేవలు తదితరాల్లో మార్గదర్శులు మద్దతివ్వడం ద్వారా బంగారు కుటుంబాలు కూడా మార్గదర్శులుగా ఎదిగేలా చేయొచ్చన్నారు. పీ4లో మేము సైతం అంటూ స్వచ్ఛందంగా ముందుకొచ్చిన గాయత్రీ వొడా టెక్, కృష్ణా ఇంజనీరింగ్ వర్క్స్, డెవీ న్యూ లైఫ్ యాజమాన్యా లకు కలెక్టర్ లక్ష్మీశ ధన్యవాదాలు తెలిపారు.

# మర్యాదపూర్వకంగా తంబళ్ళపల్లి రమాదేవి ని కలిసిన షేక్ రహిమతుల్లా

**నందిగామ ప్రతినిధి, ఆగస్టు 12 (రిపబ్లిక్ న్యూస్)**

నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్ళపల్లి రమాదేవి ని మర్యాద పూర్వకంగా కలిసిన జుజ్జురు సొసైటీ చైర్మన్ గా జనసేన పార్టీ తరుపున నియమితులైన షేక్ రహిమతుల్లా. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొమ్మిశెట్టి భాస్కరావు నరసింహారావు పాలెం గ్రామ జనసేన అధ్యక్షులు బోయిన శ్రీనివాస్, గుంటక మాధవరెడ్డి, నిమ్మా బాబురావు, బొమ్మిశెట్టి లక్ష్మణరావు, లంకోజీ బుజ్జి, పగడాల రాధాకృష్ణ, %Sk%.రఫీ, బొమ్మిశెట్టి భాస్కర్, పగడాల సత్యనారాయణ, కోలా రాధాకృష్ణ, పసుపులేటి వెంకటేశ్వర్లు, కోలా గోపాల్, ఎమ్ ఆర్ పి యస్ అధ్యక్షుడు నరేష్, యస్ కె సుభాని పాల్గొన్నారు.




# మైనార్టీ వారసత్వ ప్రదేశాలు,ప్రార్థనా స్థలాల పరిరక్షణకు కేంద్రం కట్టుబడి ఉంది

**ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ప్రశ్నకు కేంద్రం లిఖిత పూర్వక సమాధానం**

**కాకినాడ, ఆగస్టు 12 (రిపబ్లిక్ న్యూస్)?**

దేశంలో మైనార్టీ వారసత్వ ప్రదేశాలు, ప్రార్థనా మందిరాలతో పాటు తీర్థయాత్ర కేంద్రాల పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, వీటి కోసం రాష్ట్రాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నట్లు కేంద్ర సంస్కృతి,పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ స్పష్టం చేశారు. మైనార్టీ వారసత్వ ప్రదేశాలు,ప్రార్థనా స్థలాలు, తీర్థయాత్ర కేంద్రాల పరిరక్షణకు కేంద్రం తీసుకుంటున్న చర్యలు, రాష్ట్రాలకు కేటాయిస్తున్న నిధులపై సోమవారం కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి షెకావత్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. దేశంలో ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (%ూూ×%) పరిధిలో 3,685 కేంద్రీయ పరిరక్షిత స్మారక చిహ్నాలు ఉన్నాయని, వీటిలో మైనారిటీ వారసత్వ ప్రదేశాలు కూడా ఉన్నాయని తెలిపారు. వీటి పరిరక్షణ కు జాతీయ పరిరక్షణ విధానం %-% 2014 ప్రకారం రాష్ట్రాలకు క్రమం తప్పకుండా కేంద్రం నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో అమరావతి సర్కిల్ కు గడిచిన 2020-21 లో రూ.4.57 కోట్లు నిధులు కేటాయించగా, 2024-25 లో రూ. 6.50 కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. దీంతో పాటు రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతిపాదనలను కేంద్రం ఎప్పటికప్పుడు సమీక్షించి అవసరమైన చర్యలు తీసుకుంటుందని కేంద్రమంత్రి స్పష్టం చేశారు.



## జయంతి గ్రామంలో విషాదం

# విద్యుత్ షాక్‌తో లైన్‌మెన్ మృతి

**ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు ప్రతినిధి, ఆగస్టు 12 (రిపబ్లిక్ న్యూస్)**

జయంతి గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది విధి నిర్వహణలో ఉన్న ఓ లైన్‌మెన్ విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. మృతుడిని చెరువు మాదారం నాయక్‌గా గుర్తించారు. స్థానికుల కథనం ప్రకారం, నాయక్ కొత్తగా విధుల్లో చేరిన లైన్‌మెన్ జయంతి గ్రామంలోని ఓ విద్యుత్ స్తంభం ఎక్కి వైర్లను సరిచేస్తుండగా, ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రసరణ జరిగి షాక్‌కు గురయ్యాడు. దీంతో, అతను స్తంభం పైనుంచి కిందపడి పోయాడు. తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడి కక్కడే మృతి చెందాడు.

ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ అధికారులు, పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# మాజీసైనికుల, వితంతువుల సమస్యల పరిష్కారము

**జిల్లా సైనిక సంక్షేమాధికారి,కర్నూలు.**

**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 12(రిపబ్లిక్ న్యూస్)**

ఈ నెల 22.08.2025 వ తేదిన ఉదయం 10.30 నుండి సాయంత్రము 5.00 గంటల వరకు మద్రాస్ రెజిమెంట్ ఆద్వర్యములో, సమస్యల పరిష్కార సమావేశము జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయములో జరుగును. మద్రాస్ రెజిమెంట్కు సంబందించిన మాజీ సైనికులు మరియు వారి వితంతువులు మాత్రమే తమ కు ఎలాంటి సమస్యలున్న సత్వర పరిష్కారము కొరకు తమ పెన్షన్ పేమెంట్ ఆర్డరు, డిశ్చార్జ్ బుక్, అప్డేట్ బ్యాంకు పెన్షన్ పాస్ బుక్ లు మరియు సంబందిత అన్ని ద్రువపత్రములతో స్వయముగా జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయము, స్వయముగా హజరు కర్నూలు కు ఈ నెల తేది 22.08.2025 వ తేదిన కావలసినదిగా తెలియజేయడమైనది. తదుపరి వివరముల కొరకు జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయమును (08518-229445) పని వేళలో సంప్రదించవలేనని తెలియజేయడమైనది.



# నంద్యాల లో ఘనంగా జాతీయ గ్రంథపాలకుల (లైబ్రేరియన్స్) దినోత్సవం.

**నంద్యాల అర్బన్, ఆగస్టు 12, రిపబ్లిక్ న్యూస్:**

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు గా చెబుతున్నారు.అలాంటి గ్రంథాలయాలకు గ్రంథపాలకుడు (లైబ్రేరియన్) పూజారి పాత్ర పోషిస్తాడు. పాటకుడికి అవసరమైన పుస్తకాలు అందించడంలో లైబ్రేరియన్ కీలకంగా వ్యవహరిస్తాడు. వందల పుస్తకాల్లో పాఠకుడికి అవసరమైన పుస్తకం ఎక్కడ ఉందో ఆ గ్రంథ పాలకులకే తెలుస్తుంది. ఆగస్టు 12వ తేదీని జాతీయ గ్రంథపాలకుల దినోత్సవం (నేషనల్ లైబ్రెరియన్స్ డే) సందర్భంగా నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ గ్రంథాలయంలో నేషనల్ లైబ్రెరియన్స్ డే ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నంద్యాల లైబ్రేరియన్ శ్రీధర్ మాట్లాడుతూ లైబ్రెన్స్ డే పితామహుడుగా చెప్పుకుంటున్న ఎస్ ఆర్ రంగనాథన్ జయంతి సందర్భంగా నేషనల్ లైబ్రెరియన్స్ డే ఆగస్టు 12న జరుపుకుంటున్నారన్నారు. లైబ్రరీలలో ఉండే వేల పుస్తకాలలో పాఠకునికి అవసరమైన పుస్తకం సమయం వృధా కాకుండా చేరేలాగా పంచ సూత్రాలను డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ ప్రవేశపెట్టాడు. ఆధునిక గ్రంథాలయ పితామహుడుగా ఎస్సార్ రంగనాథన్ పేర్కొంటారు. ప్రస్తుతం దేశంలో గ్రంథాలయాల నిర్వహణలో ఈయన సూచించిన పంచ సూత్రాలను అమలు చేస్తూ,అవసరమైన పుస్తకాలను పాఠకులకు దగ్గర చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు మరియు గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.




ఎస్ ఆర్ రంగనాథన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న లైబ్రేరియన్ శ్రీధర్

# తాండూర్ లో మంద కృష్ణ మాదిగ మహాగర్జన సభ

## పెద్ద ఎత్తున పింఛన్ దారులు తరలి రావాలి

## ఎమ్మార్పిస్ జిల్లా అధ్యక్షులు మల్లిఖార్జున్



**బషీరాబాద్ ఆగస్టు 12 (రిపబ్లిక్ న్యూస్)** తాండూర్ లో ఆగస్టు 16న పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ చేయూత పింఛన్లు పెంచాలని నిర్వహిస్తున్న మహా ఘర్జన సభకు పెద్ద ఎత్తున్న పింఛన్ దారులు తరలి రావాలని ఎమ్మార్పిస్ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్ మాదిగ తెలిపారు. మంగళవారం బషీరాబాద్ మండలం లోని పలు గ్రామాల్లో పర్యటిస్తూ ఈ సందర్భంగా మల్లికార్జున్ మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పింఛన్లు పెంచాతం అని ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీ ప్రకారం పెంచాలని తాండూర్ లో నిర్వహిస్తున్న మహాఘర్జన సభకు పెద్ద ఎత్తున పెంచన్ దారులు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎం ఎస్ పీ జిల్లా ఉపాధ్యక్షులు బీ. కృష్ణ, బసప్ప, గ్రామాల పెంచన్ దారులు పాల్గొన్నారు

# ప్రభుత్వ నిబంధన మేరకు ఇంటి నిర్మాణం చేపట్టాలి

**రాయికల్ పట్టణం. ఆగస్టు 12.( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు ఇంటిని నిర్మించుకోవాలని మున్సిపల్ మేనేజర్ వెంకట్ అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలోని 1 వార్డులలో నిరుపేద కుటుంబానికి చెందిన భారతం దేవమ్మ ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి,అన్లైన్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వారు సూచించిన స్థలాన్ని చదును చేసి ఇంటి నిర్మాణం చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి లబ్ధిదారులు 400 స్క్వేర్ ఫీట్స్ కు తగ్గకుండా 600 స్క్వేర్ ఫీట్స్ కు పెరగకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలని పెరగకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ బి.వెంకటి,హౌసింగ్ ఎ.ఇ పి. తిరుమల,మున్సిపల్ సిబ్బంది రజాక్,గంగారెడ్డి, శేఖర్ నరేష్ వార్డు కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వార్డ్ ఇంచార్జ్ మొహమ్మద్ షాకీర్ బొద్దుల శివ కుమార్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వచ్ఛతా హీ సేవా






**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 12 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ జానియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం సుమారు 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల ప్రాంగణంలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఇమ్రాన్ ఖాన్ మాట్లాడుతూ ప్రతి వాలంటీర్ వారానికి ఒక రోజు స్వచ్ఛతా హీ కార్యక్రమంలో పాల్గొని, కళాశాల ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దీనివల్ల సూక్ష్మ జీవులు క్రిమి కీటకాదులు రాకుండా, వర్షకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు రాకుండా మనం జాగ్రత్త పడ్డ వాళ్ళం అవుతామని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమతి ఎన్ఎస్ఎస్ పీవో గంగాప్రసాద్, అధ్యాపకులు నటరాజన్, హబీబ్, సుబ్రమణ్యం భోదనేతర సిబ్బంది పాల్గొన్నారు .

# మహా గర్జన ను జయప్రదం చేయండి

**యాలాల ఆగస్టు 12(రిపబ్లిక్ న్యూస్)**



ఆగస్టు 16 న తాండూరు లో జరిగే వికలాంగుల,వృద్ధుల వితంతువుల మహాగర్జన ను విజయవంతం చేయాలని యాలాల మండల ఏం. ఆర్.పీ.ఎస్. అధ్యక్షులు సూర్యప్రకాష్ మెట్లి పిలుపునిచ్చారు. మంగళవారం యాలాల మండలం దేవనూర్ గ్రామంలో నిర్వహించిన సమావేశంలోఅధ్యక్షులు సూర్యప్రకాష్ మెట్లి మాట్లాడుతూ వికలాంగులకు 6000 వేల పెన్షన్,వృద్ధులకు, వితంతువులకు,చేయూత పెన్షన్ దారులకు 4000 వేలు పెన్షన్ పెంచాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఆగస్టు 16న తాండూర్ లో జరిగే సింహాగర్జన వికలాంగుల అందరూ తలిరావాలని అన్నారు. ఈ గర్జనకు ఏం.ఆర్.పీ.ఎస్. వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నట్లుగా తెలిపారు యాలాల మండల వికలాంగ, చేయూత, వృద్ధ పెన్షన్ దారులందరు హాజరుకావాలని పెన్షన్ పెంపు కోసం జరుగుతున్న పోరాటంలో భాగస్తులు కావాలనీ మందకృష్ణ మాదిగ కు అండగా నిలిచి మన పెన్షన్ ను సాధించుకుందాం అనితెలిపారు ఈ కార్యక్రమంలో మెట్లి కృష్ణ,దేవనూర్ పెన్షన్ దారులు పాల్గొన్నారు.

# వాట్సాప్ గ్రూప్ ప్రైవేట్ కార్ లతో ఆర్టీసీకి గండి

**రాయికల్ పట్టణం.ఆగస్టు 12 ( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం, పరిసర ప్రాంతాల గ్రామాల నుండి మరియు కోరుట్ల పట్టణం పరిసర ప్రాంతాల గ్రామాల నుండి ప్రవేట్ కార్ వారు కొందరు వాట్సాప్ గ్రూపులు క్రియేట్ చేసి హైదరాబాద్ టు జగిత్యాల్ మరియు కోరుట్ల మరియు రాయికల్ మెట్పల్లి ప్యాసింజర్ కొట్టడం జరుగుతుంది ఒక్కొక్క గ్రూపులో 250 కార్లు ఉన్నాయి ఇలా కొందరు వాట్సాప్ గ్రూపులు క్రియేట్ చేసి ఆర్టీసీ గవర్నమెంట్ కు ప్రతిరోజు తీవ్ర నష్టం కలిగిస్తున్నారు మరియు కొందరు సెల్ఫ్ డ్రైవింగ్ పేరిట ఒక్క రోజుకు 2000 చొప్పున ఇవ్వడం జరుగుతుంది ఇలా ఇవ్వడం ద్వారా వాహనం తీసుకు వెళ్లిన వారికి సరిగ్గా డ్రైవింగ్ చేయడం రాక ఎదుటివారిని గుద్దడం జరుగుతుంది మరియు తీసుకు వెళ్లిన వారి చేతిలో వాహనముకు ఎలాంటి డ్యామేజ్ అయిన జరిగితే వాహనం ఇచ్చిన వారు వాళ్లను బెదిరించి డబ్బులు డిమాండ్ చేస్తున్నారు ఇలా తెలియక సెల్ఫ్ డ్రైవింగ్ తీసుకుపోయిన వాళ్ళు చాలామంది వేళల్లో లక్షల్లో నష్టపోతున్నారు మరియు మొబైల్ ఫోన్లో బ్లా బ్లా ప్రైవేట్ యాప్ ద్వారా హైదరాబాదు నుంచి జిల్లాలకు జిల్లాల నుంచి హైదరాబాద్కు లక్షల మంది ప్రైవేట్ క్యాబ్లో ప్యాసింజర్ లాగా తిరగడం జరుగుతుంది ఇలా ఈ యాప్ ద్వారా కూడా ఆర్టీసీ చాలా నష్టపోతుంది దయచేసి ఈ వాట్సాప్ గ్రూపులను మరియు ఈ సెల్ఫ్ డ్రైవింగ్ లను మరియు ఈ బ్లా బ్లా ఆప్ ను అరికట్టగలరని మరియువాట్సాప్ గ్రూప్ అడ్మిన్స్ పైన కఠిన చర్యలు తీసుకోవాలని,ఆర్టీవోకు జిల్లాలోని మరియు మండలాల్లోని మరియు గ్రామాల్లోని టాక్సీ ప్లేట్ వెహికల్ నడిపేవారు ఈ వ్యవస్థను అరికట్టాలని మనవి చేసుకుంటున్నారు

# కుప్పంలో ఫోటోగ్రాఫర్ ఆరోగ్యం పై సోను సూద్ ఆ రా

**కుప్పం రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు ,12**



కుప్పంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఫోటోగ్రాఫర్ మాది గాయపడ్డారు అతడిని సోను సూద్ ఫోన్లో పరామర్శించారు మాది వైద్యానికి సాయం చేయాలని కుటుంబం సభ్యులు మిత్రులు సామాజిక మాధ్యమాల ధార కోరారు కుప్పం పూరి ఆర్ట్ పురుషోత్తం ఈ విషయాన్ని సోను సూద్ దృష్టికి తీసుకుని వెళ్లారు స్పందించిన సోను సూద్ వీడియో కాల్ ద్వారా పరామర్శించి మాది ఆరోగ్యం గురించి ఆరా తీశారు కుప్పంలో తరచూ రోడ్డు ప్రమాదాలు భారీ స్థాయికి చేరుతున్నాయి కావున ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారు జాగ్రత్తగా నడపాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు

# రాహుల్ గాంధీ అరెస్ట్ ను ఖండించిన రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 12 (రిపబ్లిక్ న్యూస్)**



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత పార్లమెంట్ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, ఇతర ఇండియా కూటమి ఎంపీలను కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా అరెస్ట్ చేయడాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ దేశంలో ఎన్నికల నిర్వహణలో సిఈసి పూర్తిగా విఫలమై, పాలక బీజేపీకి లబ్ది చేకూరే విధంగా పని చేసిన విషయం రాహుల్ గాంధీ ఆధారాలతో ప్రజల ముందు ఉంచారని, దానికి సమాధానం చెప్పకుండా కేంద్ర ప్రభుత్వం గాంధేయ పద్ధతిలో అహింసాయుతంగా నిరసన తెలిపిన రాహుల్ గాంధీ, తదితరులను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానందచారీ, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దగ్ధమైన గోడౌను పరిశీలించిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్.





**మెట్ పల్లి :-ఆగస్టు 12 (రిపబ్లిక్ న్యూస్)** మెట్ పల్లి పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో దగ్ధమైన గన్ని సంచిల గోడౌన్ ను పరిశీలించిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ ఈ సందర్భంగా వారు మెట్ పల్లి ఆర్డీవో కి పలు సూచనలు చేశారు పక్కన కాలనీ వాసులు నివాసం ఉన్నందున అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకుంటూ ముందు ముందు ఎటువంటి నష్టం జరగకుండా మళ్లీ ఇలాంటి సంఘటనలకు తావు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని వారిని కోరారు రెండు రోజుల నుండి మంటలు ఆర్పడానికి కష్టపడుతున్న అగ్నిమాపక సిబ్బందికి మరియు మున్సిపల్ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గోవర్ధన్ మున్సిపల్ కమిషనర్ మోహన్ ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో వరప్రసాద్ మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సబ్స్టేషన్ కు అదనపు పవర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

## పనుల పరిశీలించిన జగిత్యాల ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సుదర్శనం

**ఇబ్రహీంపట్నం: ఆగస్టు 12, (రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం అమ్మక్కపేట్ 33/11కేవీ సబ్స్టేషన్ లో సామర్థ్యానికి మించి లోడు నమోదు అవుతున్న దృష్ట్యా రూపాయలు 85 లక్షలతో అదనపు 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ మంజూరి కావడం జరిగింది. మూడు రోజుల క్రితం సబ్స్టేషన్ లో ఉంచారు. ఏర్పాటు స్థాపనకు అవసరమయ్యే విస్తరణ పనులను మంగళవారం జగిత్యాల జిల్లా ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సుదర్శనం ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడుతూ పనుల్లో వేగం పెంచాలని, 18 వ తేదీ లోగా అందుబాటులోకి తేవాలని గుత్తేదారు ను సుచించారు. ఖరీఫ్ పంటల కొరకు లోడు రోజురోజుకూ అనూహ్యంగా పెరుగుతుందని, వాటిని తట్టుకోవాలంటే రెండవ 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ వినియోగంలోకి తేవడం జరిదన్నారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డీఈ మధుసూదన్, మల్లాపూర్ ఏడీఈ మనోహర్, కన్స్ట్రక్షన్ ఏడీఈ రాజబ్రహ్మాచారి, ఏఈ రవి, సబ్ ఇంజినీర్ చవాన్ ఇందాల్, లైన్మన్ రాము, కాంట్రాక్టర్ లింగం తదితరులు పాల్గొన్నారు.

# నుదుటన మూడు నామాలతో పుట్టిన దూడ




**పుంగనూరు ప్రతినిధి 12 ఆగస్టు (రిపబ్లిక్ న్యూస్)**మండలం లోని గడ్డంవారిపల్లి గ్రామపంచాయతీ, పెద్దకమ్మపల్లి కి చెందిన కోయ రవినాయుడు తన ఇంటివద్దగల ఆవును ఒకదాన్ని తిరుపతి తిరుమల దేవస్థానం కు వదిలిపెట్టారు. ఐతే ఆ ఆవు ఈమధ్య పెయ్యదూడకు జన్మనిచ్చింది. ఈ దూడకు నెత్తిన మూడునామాలు పుట్టడంతో రవినాయుడు కుటుంబీకులు చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఐతే ఇలా చిన్న దూడ కు నామాలు ఉండటంతో గ్రామం నుండినే కాకుండా చుట్టుప్రక్కల గ్రామాలనుంచి ప్రజలు తండోప తండోలుగా వచ్చి దూడకు పూజలు చేస్తున్నారు ఐతే వారు మాత్రం దూడ అమ్మను దేవుడికి ఇచ్చాము కాబట్టి దూడకూడా దేవుడిదే అంటున్నారు. కొందరు ఇది అంతా దేవుడి మాయ అంటున్నారు.

# అంత్యక్రియలకు హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 13రిపబ్లిక్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం మండల పీర్ల తండా గ్రామ ఆప్తులు బాబు నాయక్ తల్లి అనారోగ్యం తో మృతి చెందిన విషయం తెలుసుకొని ఈరోజు వారి అంత్యక్రియలకు హాజరై పూలమాల వేసి నివాళులు తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ధైర్యం గా ఉండాలని తెలియజేసిన లిరాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి లి వారితోపాటు పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ బాబు.ప్రేమ్ సింగ్ . లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ లైఫ్ భీమా చెక్కు పాలసీదారుని నామినికి అందించిన కల్లేర్ ఎస్సై మధుసూదన్ రెడ్డి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 13రిపబ్లిక్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండల పరిధిలోని బిబిపేట్ గ్రామానికి చెందిన మంగలి బాలరాజు గత కొద్ది రోజుల క్రితం మరణించారు. ఆయన రెండు సంవత్సరాలకు ముందు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లో ఇన్సూరెన్స్ పొంది ఉన్నారు. ముందుగానే శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్లో ఇన్సూరెన్స్ పొంది ఉన్న కారణంగా ఆయన భార్య మంగలి శివలీల 6,30,000 ప్రమాద బీమా లబ్ధి పొందారు. ఈ చెక్కునీ కల్లేరు మండలం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మదన్ రెడ్డి చేతుల మీదుగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ రీజినల్ మేనేజర్ విజయ్ కుమార్ నామినీకి అందజేశారు.

# పలమనేరు నియోజకవర్గం లోబై రెడ్ల పల్లి లో భారీగా ఎర్రచందనం పట్టివేత



**బై రెడ్ల పల్లి రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 12**

బైరెడ్డిపల్లి మండలం ఆలా పల్లి కొత్తూరులో భారీగా ఎర్రచందనం పట్టబడింది పక్కా సమాచారంతో పలమనేరు అటవీశాఖ అధికారులు దాడులు చేశారు పొలాల వద్ద ఒక ఇంట్లో దాసి ఉంచిన 144 దుండగులు స్వాధీనం చేసుకున్నట్టు సబ్ డి ఏ ఎఫ్ వేణుగోపాల్ తెలిపారు వీటి విలువ సుమారు రూ 30 లక్షలు నుంచి రూ 40 లచ్చల వరకు ఉండొచ్చన్నారు దాడుల్లో ఎఫ్ఆర్ఓ ఎస్ ఎస్ ఓ సుకుమార్ రమేష్ తదితరులు పాల్గొనడం జరిగినది

# రాయికల్ పట్టణం లో నీ బైపాస్ రోడ్ లో నేలకొరిగిన చెట్టు



**రాయికల్ పట్టణం.ఆగస్టు 12. ( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో కొద్దిపాటి వర్షానికి బైపాస్ రోడ్డులో గల ఎర్ర రాజేశం మారుతి ప్రింటింగ్ ప్రెస్ ఎదురుగా మధ్యలో గల చెట్టు నేలకొరిగింది ఏ.వి రాసి ఉండే ఈ రోడ్డులో చెట్టు విరిన సమయాన ఏలాంటి వాహనలు రాకపోవడంఏలాంటి ప్రాణ నష్టము జరగలేదు ఎవరైనా చెట్ల కింద నిలిచి ఉండవద్దని షెల్టర్ ఉన్న కాడానే ఆగాలని పోలీసులు చెప్తున్నారు

# కత్తితో దాడి చేసి గాయపరిచిన వ్యక్తి అరెస్ట్, రిమాండ్ కు తరలింపు

కోరుట్ల టౌన్, ఆగస్ట్ 12 (రిపబ్లిక్ న్యూస్) కత్తితో దాడి చేసి గాయపరిచిన వ్యక్తిని అరెస్ట్, రిమాండ్ కు తరలించినట్లు కోరుట్ల ఎస్సై చిరంజీవి తెలిపారు. ఎస్సై చిరంజీవి తెలిపిన వివరాల ప్రకారం..కోరుట్ల పట్టణంలోని బంజారా నగర్ కాలనీకి చెందిన లకావత్ గణేష్ కు, ఇదే పట్టణానికి చెందిన శ్రీనివాసా రోడ్ నివాసితుడు పోతువంచ గిరిరాజ్ ల మధ్య గతంలో ఐచర్ వ్యాన్ డబ్బుల విషయంలో జరిగిన గొడవలు మనసులో పెట్టుకొని లకావత్ గణేష్ ఈ నెల 10,వ తేదీ ఆదివారం రోజున రాత్రి సుమారు 11:30 గంటలకు పోతువంచ గిరిరాజును చంపాలనే ఉద్దేశంతో కత్తితో దాడి చేయగా, అతను తప్పించుకోగా, పోతువంచ గిరిరాజ్ ఎడమ తొడకు కత్తి గాయాలయ్యాయి. పోతువంచ గిరిరాజు దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి మంగళవారం నేరస్థుడిని రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.

# కళాబృందాలతో తడి, పొడి చెత్త, నిషేధిత ప్లాస్టిక్ పై అవగాహన

**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 12 (రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వంద రోజుల ప్రణాళికలో భాగంగా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆధ్వర్యంలో మంగళవారం కళాబృందాలతో తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్త, డెంగ్యూ మలేరియా, ప్లాస్టిక్ పైన పాటల రూపంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని గడి మార్కెట్ ఏరియా, వివేకానంద నగర్, నంది చౌరస్తా, కొత్త బస్టాండ్ ప్రాంతాలలో కళాబృందాలు ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ కళా బృందాల ద్వారా తడి చెత్త, పొడి చెత్త, హానికారమైన చెత్త గురించి, సింగిల్ యూస్ ప్లాస్టిక్ గురించి కళాబృందాలతో అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రజలు ఇంటి నుంచి వచ్చే చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్తలుగా వేరు చేసి, మున్సిపల్ ఆటోలకు అందించాలని కోరారు. రోడ్ల మీద, మురికి కాలువల్లో ఎక్కడపడితే అక్కడ చెత్తను




పారవేసినచో దోమలు, ఈగలు వ్యాప్తి చెంది, ప్రజలు అనారోగ్యానికి గురవుతారని, కావున చెత్త ఎక్కడపడితే అక్కడ వెయ్యరాదని అన్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ పారేసిన యెడల జరిమానాలు విధించబడతాయని హెచ్చరించారు. ఇంటి చుట్టుపక్కల ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కోరుట్ల పట్టణంలో ఉన్న వాణిజ్య సంస్థలందరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని




కోరారు. లేనియెడల జరిమానా విధించడంతోపాటు షాప్ సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, అకౌంటెంట్ ఆఫీసర్ శివకుమార్, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, టి.ఎం.సి శ్రీరామ్ గౌడ్, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, ఆర్పిలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# సమరశీల ఉద్యమాల రథసారథి ఏఐఎస్ఎఫ్

**నందికొట్కూరు, ఆగస్టు 12 ,(రిపబ్లిక్ న్యూస్):**
ఉద్యమాలలో ఉద్భవించి, పోరాటాలలో రాటుదేలి సామ్యవాద సమాజ స్థాపన కోసం అవిరళ త్యాగాలతో ఉద్యమాన్ని నిర్మిస్తున్న ఏకైక విద్యార్థి సంఘం అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్స్వాతంత్రం మా జన్మహక్కు"ని భారతజాతి ఎలుగెత్తి నినదిస్తున్న తరుణంలో పొత్తిళ్లలోనే పిడికిలి బిగించి 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఆవిర్భవించిందిని ఏఎస్ఎఫ్ మాజీ నాయకులు వి. రఘురామమూర్తి, ఎం. శ్రీనివాసులు అన్నారు. మంగళవారం స్థానిక నందికొట్కూరు పట్టణంలో ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవము సందర్భంగా తాలూకా సమితి అధ్యక్షులు వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు అనంతరం ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు రఘురాం మూర్తి , ఎం.శ్రీనివాసులు పటేల్ సెంటర్ నందు ఏఐఎస్ఎఫ్ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పాలనకు సమాధి కట్టడంలో అగ్రభాగాన నిలిచింది. నాటినుండి నేటి వరకు




దేశాన్ని ప్రగతి పథం వైపు నడిపించడానికి పోరాటాల మార్గాన్ని ఎంచుకుంది మార్క్సిజం లెనినిజం తన ఊపిరిగా, శాస్త్రీయ సోషలిజం తన గమ్యంగా, సెక్యులరిజాన్ని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడం తన కర్తవ్యమని సమరశీల విద్యార్థి ఉద్యమాల నిర్మాణంలో నిమగ్నమైన అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ 89 సంవత్సరాలు పూర్తిచేసుకుని 90వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంలో విద్యార్థి మిత్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.
కేంద్ర ప్రభుత్వం విద్యా వ్యస్థలలో ప్రతి సంవత్సరం క్రమంగా బడ్జెట్ తగ్గిస్తున్నదని స్వేచ్ఛ, సమానత్వం, శాస్త్రీయత లాంటి అంశాలకు తావులేకుండా కాషాయీకరణకు బరితెగిస్తున్నది నరేంద్ర మోడీ ఫాసిస్టు ప్రభుత్వం %ఖ+జ, వీజ×% లాంటి స్వతంత్ర సంస్థలన్నింటి లో మత రాజకీయాలు చొప్పించి విధ్వంసం చేస్తున్నది దేశ జిడిపి లో విద్యారంగానికి ఆరు శాతం ఖర్చు చేయవలసివున్నా కానీ,
నిధులు ఇవ్వకుండా విభజన హామీలను అమలు చేయకుండా ఒక్కశాతం వున్న కార్పోరేట్ల బడ్జెట్ మాత్రమే అమలుపరుస్తున్నది రాష్ట్రంలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ,ఉద్యోగ, ఉపాధి కల్పన ఊసే లేదు అందుకే అఖిల భారత విద్యార్థి సమైక్య(ఏఐఎస్ఎఫ్) బిజెపి మతోన్మాద కాషాయకరణ కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పోరాటం చేస్తున్నది అన్నారు.
ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శులు మహానంది తాలూకా నాయకులు ఆనంద్ కిరణ్, చందు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# కార్పొరేట్ విద్యాసంస్థల ప్రయోజనాల కోసం తీసుకువచ్చిన
# చీకటి జీవోలను రద్దు చేయాలి: పి డి ఎస్ యూ

**నందికొట్కూరు, ఆగస్టు 12, (రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలో విద్యారంగ సమస్యలపై కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కార్పొరేట్ విద్యాసంస్థల ప్రయోజనాల కోసం తీసుకొచ్చిన చీకటి జీవోను తక్షణమే రద్దు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) రాష్ట్ర నాయకుడు కే.ఆది డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ నందు ధర్నా నిర్వహించి అనంతరం జీవో కాపీలను దగ్నం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల హక్కులను హరించేలా ప్రభుత్వ పాఠశాలల్లోకీ, జూనియర్ కళాశాలల్లోకి విద్యార్థి సంఘాలు ప్రవేశించకుండా నిషేదిస్తూ ప్రభుత్వం ఆగస్టు ఒకట వ తేదీన విడుదల చేయడాన్ని పీ డీ ఎస్ యూ విద్యార్థి సంఘం తీవ్రంగా ఖండిస్తుంది. విద్యార్థి సంఘాలు రాజకీయం కోసం కాదని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, హక్కుల కోసం, విద్యా రంగంలో ఉన్న అన్యాయాలపై పోరాటాలు నిర్వహిస్తాయని అన్నారు. ఈ పద్ధతిలో విద్యార్థి సంఘాలపై నిషేధం విధించడం ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కే చర్య అని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలలను



మూసివేసే జీవో నెంబర్ 18,19 రద్దు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా 4602 ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయి, ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాలలో సరైన మౌలిక సదుపాయాలు లేవు, తల్లికి వందనం పథకం షరతులపై మాట్లాడి ప్రశ్నిస్తే, ప్రభుత్వ విద్యను పరిరక్షించాలని అడిగితే విద్యార్థి సంఘాలపై నిషేధం చేయడం అలాంటి ఉత్తర్వులు చేయడం చాలా దుర్మార్గమని అన్నారు.
ప్రధానంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ , కార్పొరేట్ పాఠశాలలన్నీ కూటమి ప్రభుత్వ నాయకులవేనని నారాయణ,శ్రీచైతన్య,భాష్యం ఈ పాఠశాలల ఫీజుల



దోపిడీని పుస్తకాలను అధిక ధరలు అమ్మకోవడానికీ, విద్యను వ్యాపారం చేసుకోవడానికి వారి మేలుకోసమేనని ఈ ఉత్తర్వులని అన్నారు. అదేవిధంగా విద్యార్థి సంఘ ఎన్నికలు నిర్వహించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి చీకటి జీవో, 30/67/2025%ూ% ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో డివిజన్ కోశాధికారి శ్యాం నాయక్, ఉపాధ్యక్షుడు సూరి, జగదీష్, జగన్,మహబూబ్ మొదలైన వారు పాల్గొన్నారు.

## శివ మార్కండేయ కోటి నవదుర్గ ఆలయంలో సామూహిక మంగళ గౌరీ వ్రతాలు





**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 12 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని శ్రీ శివ మార్కండేయ కోటి నవదుర్గ దేవాలయంలో శ్రావణ మాస సందర్భంగా పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ ఆధ్వర్యంలో మంగళవారం సామూహిక మంగళ గౌరీ వ్రతాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రదీప్ శర్మ వైదిక నిర్వహణలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సామూహిక మంగళ గౌరీ వ్రతాన్ని ఆచరించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ అధ్యక్షులు గుంటుక ప్రసాద్, సంఘ కార్యవర్గం, యువత కార్యవర్గం పాల్గొని భక్తిశ్రద్ధలతో వైభవోపేతంగా మంగళ గౌరీ వ్రతాన్ని నిర్వహించారు

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన
# ప్రమాణాలతో కూడిన విద్యనందించాలి
### - జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**జగిత్యాల జిల్లా ప్రతినిధి,**
**ఆగస్ట్ 12 ( రిపబ్లిక్ న్యూస్)**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులందరికీ నాణ్యత మైన విద్యనందించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని భూషణ్ రావుపేట గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా పాఠశాల లోని విద్యార్థుల స్థితి గతులు, పాఠశాలలో మౌలిక వసతులను విద్యార్థులనుఅడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యా ప్రమాణాలు, బోధన విధానాన్ని క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన, నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ అన్నారు. విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల సమయపాలన, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు. ఉపాధ్యాయులంతా పాఠశాలలోని ప్రతీ విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించాలని, సర్కారు బడుల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులు పనిచేస్తారు, కావున విద్యాభ్యాసంలో వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వంద శాతం ప్రగతి సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందిస్తున్నారా అని సిబ్బందిని, విద్యార్థులను ముఖాముఖి అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని, పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జివాకర్ రెడ్డి, ఎమ్మార్వో, ఎంపిడిఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వం వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చెయ్యాలి

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :**
జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయాలని విద్యార్థి, నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన "హలో నిరుద్యోగి, చలో రాజభవన్" కార్యక్రమనికి వెళ్తున్నారని ముందోస్తు సమాచారంతో ఈ రోజు తెల్లవారుజామున విద్యార్థి సంఘాల, మరియు ప్రజా సంఘాల నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో అనేక ర్యాలీల్లో నిరుద్యోగులకు ప్రతి ఏడాది క్యాలెండరు ప్రకారం జాబ్స్ విడుదల చేస్తామని, చెప్పి ఇప్పుడు అధికారంలోకి వచ్చాక జాబ్ నోటిఫికేషన్లు విడుదల చేయకుండా ప్రభుత్వం విద్యార్థి నిరుద్యోగులను మోసం చేసిందని అన్నారు. నిరుద్యోగులను, విద్యార్థుల ను అరెస్టు చేస్తే ఉద్యమాలు, అధికమవుతాయే తప్ప ఆగవు అని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గమనించాలని అన్నారు, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలో భాగంగా క్యాలెండర్ ప్రకారం జాబ్ నోటిఫికేషన్లు విడుదల చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో, విద్యార్థి సంఘాల నాయకులు, చిప్పకుర్తి శ్రీనివాస్, జుమ్మిడి గోపాల్, శ్రీకాంత్, సంజయ్, కర్ణకంటి రవీందర్, కొట్టె నటేశ్వర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.




# ధర్మపురి ప్రెస్ క్లబ్ (ఐజేయు) అధ్యక్షునిగా మధు మహాదేవ్

**జగిత్యాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు 12( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా ధర్మపురి మండల ప్రెస్ క్లబ్ టీయూడబ్ల్యూజే ( ఐజేయు ) అధ్యక్షునిగా మధు మహాదేవ్ , ప్రధాన కార్యదర్శిగా బొడ్డు కిషన్ ఎన్నికయ్యారు. ధర్మపురిలోని స్థానిక కర్నె అక్కపెల్లి కళ్యాణమండపంలో రాష్ట్ర నాయకులు జె.సురేందర్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ సంపాదకులు సంగనభట్ల రామకృష్ణయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోపాలచారి,ఆధ్వర్యంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) జగిత్యాల జిల్లా అధ్యక్షుడు చీటీ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ధర్మపురి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మధుమహాదేవ్ , ప్రధాన కార్యదర్శిగా బొడ్డు కిషన్ (నమస్తే తెలంగాణ రూరల్), ఉపాధ్యక్షులుగా క్యాదాసు స్వామి (జనం సాక్షి), ముత్తినేని శ్రీనివాస్ (బి ఆర్ కె న్యూస్ ఎలక్ట్రానిక్ మీడియా) సహాయ కార్యదర్శిగా బాకీ రాజన్న (క్రైమ్ న్యూస్), అక్కినపల్లి బాబు కుమార్ ( నవతెలంగాణ) ఆర్గనైజింగ్ సెక్రటరీగా గడిపల్లి వెంకన్న (పవర్), కోశాధికారిగా కర్నే సంతోష్ ( క్యాపిటల్ ఇన్ఫర్మేషన్) ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మధు మహాదేవ్ మాట్లాడుతూ యూనియన్ నియమ నిబంధనల ప్రకారం నడుచుకుంటానని, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం అహర్నిషలు కృషి చేస్తానన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని జిల్లా కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా టియు డబ్ల్యూజే ( ఐజేయు ) జిల్లా ప్రధాన కార్యదర్శి సంపూర్ణ చారి, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం హరికృష్ణ ,అల్లేరాము, హైదర్ అలీ, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్ , సహాయ కార్యదర్శి రాజ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పవిత్ర ,శంకర్ గౌడ్ , ధర్మపురి ప్రెస్ క్లబ్ సభ్యులు పాత శ్రీనివాస్ బొంగురాల రాజేష్, చిలువేరి సురేష్, ముప్పట్ల రాజేందర్, కస్తూరి ప్రవీణ్ , కొండా వినయ్ కుమార్ ,రాజారాం నరేష్ ,చీటి సతీష్, తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.



# ఏసీబీకి చిక్కిన అవినీతి సర్వేయర్
### ఫోన్ పే ద్వారా రూ.10 వేల లంచం చెల్లించిన బాధితుడు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12(రిపబ్లిక్ న్యూస్)**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఓ అవినీతి సర్వేయర్ ఏసీబి వలలో చిక్కాడు. జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న సునీల్ అనే సర్వేయర్ 10 వేల రూపాయలు లంచం తీసుకొని ఏసీబీ అధికారాలకు పట్టుబడ్డాడు. భూమి సర్వే చేసి పంచనామా రిపోర్టు ఇవ్వడానికి, ఇరవై వేలు లంచంగా డిమాండ్ చేశాడు. అంతా ఇవ్వలేనన్న బాధితుడు తన దగ్గర ఉన్న పది వేలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. దీనికి గాను సర్వేయర్ సునీల్ తన అసిస్టెంట్ గా పనిచేస్తున్న మరో ప్రైవేట్ సర్వేయార్ రాజేందర్ రెడ్డి కి ఫోన్ ద్వారా 10 వేల రూపాయలను పంపించాడు. ఇరువురి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తామని ఏసిబీ డిఎస్పి వెల్లడించారు.



## మొబైల్ ఫోన్ పోగొట్టుకుంటే పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలి
### - జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు12( రిపబ్లిక్ న్యూస్)**
మొబైల్ ఫోన్ పోయిన, చోరికి గురైనా సిఇఐర్ అప్లికేషన్ సద్వినియోగం చేసుకొని తిరిగి పొందవచ్చునని జగిత్యాల జిల్లా ఎస్ పి అశోక్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా పరిధిలో పోగొట్టుకున్న, చోరికి గురైన రూ.27 లక్షల విలువగల 144 మొబైల్ ఫోన్లను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోగొట్టుకున్న లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సిఈఐఆర్ వెబ్ సైట్ ఎంత గానో ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ వెబ్ సైట్ లో వినియోగదారుల వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని వెల్లడించారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 1268 ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందజేశామని అన్నారు. సెల్ ఫోన్ల రికవరీ కోసం ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరగిందని, ప్రతి పోలీస్ స్టేషన్ లో నోడల్ అధికారుల ను ఏర్పాటుచేసి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. తమ సెల్ ఫోన్ పట్ల ఎవరు అజాగ్రత్త వహించకుండా, వివరాలను సిఈఐఆర్ వెబ్ సైట్ లో తప్పకుండా నమోదు చేసుకోవాలని సూచించారు.

## గువ్వల రమేష్ రెడ్డి గారిని రాజనాలబండ జాతరకు ఆహ్వానించిన ఆలయ ప్రధాన అర్చకులు మరియు నాయకులు



**పుంగనూరు ప్రతినిధి 12 ఆగస్టు (రిపబ్లిక్ న్యూస్)**సత్య ప్రమాణాలకు నిలయమైన రాజనాల బండ నందు వెలిసిన శ్రీ ఆంజనేయ స్వామి వారి జాతరను ఏటా ఘనంగా నిర్వహిస్తారు, రాష్ట్ర నలుమూలాల నుండి వేలాది భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని జాతరలో పాల్గొంటారు. ప్రత్యేక అలంకరణలో స్వామివారి దర్శనం ఇస్తారు ఎంతో ఘనంగా నిర్వహించే రాజనాల వల్ల జాతరకు ముఖ్య అతిథులుగా విచ్చేయాలని చౌడేపల్లి మండల అధ్యక్షులు గోల రమేష్ రెడ్డి (చిట్టి) కి ఆహ్వాన పత్రికను అందజేసిన ఆలయ ప్రధాన అర్చకులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు.

# మంత్రాలయం రాఘవేంద్ర స్వామి ఆరాధన సప్తరాత్రోత్సవాలలో భద్రత ఏర్పాట్లు పరిశీలించిన .... జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ .



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 12)** కర్నూలు జిల్లా మంత్రాలయంలో కొలువైన శ్రీ రాఘవేంద్ర స్వామి 354 వ సప్తరాత్రోత్సవాలలో భాగంగా మంగళవారం నిర్వహించిన మహా రథోత్సవంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ పాల్గొన్నారు.పూజలు నిర్వహించారు. ఫాల్కన్ వాహనం , డ్రోన్ కెమెరాలు, బాడీ ఒన్ కెమెరాలు, సిసి కెమెరాల వంటి తదితర భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పీఠాధిపతి తో జిల్లా ఎస్పీ మాట్లాడారు. పీఠాధిపతి జిల్లా ఎస్పీ ని ఆశీర్వదించారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దాదాపు 315 మంది పోలీసు బలగాలతో ఉత్సవాలలో భద్రత ఏర్పాట్లను ఏర్పాటు చేశామన్నారు. అనంతరం శ్రీమఠంలో క్యూ లైన్, దేవాలయ ప్రాకారం, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. రాఘవేంద్రస్వామి మహారథోత్సవం సజావుగా జరగుతుండడం పట్ల జిల్లా ఎస్పీ సంతృప్తి వ్యక్తం చేశారు .జిల్లా ఎస్పీ తో పాటు ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి, స్పెషల్ బ్రాంచ్ సిఐ తేజమూర్తి , మంత్రాలయం సిఐ రామంజులు , స్పెషల్ బ్రాంచ్ ఎస్సై వేణుగోపాల రాజు, మంత్రాలయం ఎస్సై శివాంజల్, శ్రీ మఠం అధికారులు ఉన్నారు.

# కౌతాళం పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 12)** కౌతాళం పోలీసు స్టేషన్ ను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, శాంతిభద్రతల పరిరక్షణకు, నేర నియంత్రణ కు చర్యలు చేపట్టాలన్నారు. బాధితులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.సైబర్ నేరాల పై, మహిళ చట్టాల పై, నూతన చట్టాల పై ప్రజలకు అవగాహన చేయాలన్నారు. జిల్లా ఎస్పీ తో పాటు కౌతాళం సిఐ ఎన్. అశోక్ కుమార్ ఉన్నారు.

# నంద్యాల లో ఘనంగా జాతీయ గ్రంథపాలకుల (లైబ్రేరియన్స్) దినోత్సవం.



**నంద్యాల అర్బన్, ఆగస్టు 12, రిపబ్లిక్ న్యూస్:** గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు గా చెబుతున్నారు.అలాంటి గ్రంథాలయాలకు గ్రంథపాలకుడు (లైబ్రేరియన్) పూజారి పాత్ర పోషిస్తాడు. పాటకుడికి అవసరమైన పుస్తకాలు అందించడంలో లైబ్రేరియన్ కీలకంగా వ్యవహరిస్తాడు. వందల పుస్తకాల్లో పాఠకుడికి అవసరమైన పుస్తకం ఎక్కడ ఉందో ఆ గ్రంథ పాలకులకే తెలుస్తుంది. ఆగస్టు 12వ తేదీని జాతీయ గ్రంథపాలకుల దినోత్సవం (నేషనల్ లైబ్రేరియన్స్ డే) సందర్భంగా నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ గ్రంథాలయంలో నేషనల్ లైబ్రేరియన్స్ డే ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నంద్యాల లైబ్రేరియన్ శ్రీధర్ మాట్లాడుతూ లైబ్రెన్స్ డే పితామహుడుగా చెప్పుకుంటున్న ఎస్ ఆర్ రంగనాథన్ జయంతి సందర్భంగా నేషనల్ లైబ్రేరియన్స్ డే ఆగస్టు 12న జరుపుకుంటున్నారన్నారు. లైబ్రరీలలో ఉండే వేల పుస్తకాలలో పాఠకునికి అవసరమైన పుస్తకం సమయం వృధా కాకుండా చేరేలాగా పంచ సూత్రాలను డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ ప్రవేశపెట్టాడు. ఆధునిక గ్రంథాలయ పితామహుడుగా ఎస్సార్ రంగనాథన్ పేర్కొంటారు. ప్రస్తుతం దేశంలో గ్రంథాలయాల నిర్వహణలో ఈయన సూచించిన పంచ సూత్రాలను అమలు చేస్తూ,అవసరమైన పుస్తకాలను పాఠకులకు దగ్గర చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు మరియు గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాయిలకు ఆత్మరక్షణ కొరకు సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రామ్ ఏర్పాటు

**ముఖ్య అతిథిగా హాజరైన ఏఎస్పీ మంద.జావళి ఆల్ఫోన్స్ - ప్రతి ఒక్క మహిళ తమ సెల్ ఫోన్లలో శక్తి యాప్ నిక్షిప్తం చేసుకోవాలని సూచన**







**నంద్యాల క్రైం, ఆగస్టు 12, (రిపబ్లిక్ న్యూస్):** మహిళలలో ఆత్మస్థైర్యం నింపడంతో పాటు అపాయం ఎదురైనప్పుడు స్వీయ రక్షణ పద్ధతులపై అవగాహన కల్పించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు మంగళవారం మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాములు ఆధ్వర్యంలో నంద్యాల నేషనల్ జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజ్ " నందు అమ్మాయిలకు ఆత్మరక్షణ కొరకు సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సుమారు 260 మంది విద్యార్థినిలు హాజరు కావడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ మంద.జావళి ఆల్ఫోన్స్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అమ్మాయిలకు జీవితంలో ఏదైనా సాధించాలి అనుకుంటే తమలో తాము సెల్ఫ్ ఇంట్రెస్ట్ పెంచుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారిలో ప్రేరణ కల్పించడం జరిగినది. రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత కొరకు ప్రత్యేకంగా రూపొందించిన శక్తి ఆప్ ను ప్రతి ఒక్క మహిళ తమ సెల్ ఫోన్లలో నిక్షిప్తం చేసుకోవాలని ఆపద సమయంలో ఈ యాప్ ద్వారా పోలీసుల నుండి తక్షణ సహాయం పొందవచ్చునని తెలియజేశారు. అంతేకాక ఏదైనా అపాయం ఎదురైనప్పుడు మిమ్మల్ని మీరు ఎలా రక్షించుకోవాలో శక్తి టీం బృందం వారు సెల్ఫ్ డిఫెన్స్ పై శిక్షణ ఇవ్వడం జరిగిందని మహిళలు తమ భద్రతకు సంబంధించిన అన్ని విషయాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని,అపాయం ఎదురైనప్పుడు వాటిని ఎదుర్కొనేలా మానసికంగా శారీరకంగా సమాయత్తం కావాలని పలు సూచనలు చేశారు. నంద్యాల మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాములు మాట్లాడుతూ నంద్యాల పట్టణ కేంద్రంలోని వివిధ స్కూళ్లలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మహిళలలో ఆత్మస్థైర్యం నింపడం కొరకు, తమను తాము ఆపద సమయంలో రక్షించుకునేందుకు స్వీయ రక్షణ పద్ధతులపై శిక్షణ పొందిన పోలీసు సిబ్బంది ద్వారా సెల్ఫ్ డిఫెన్స్ పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కాలేజ్ చైర్మన్ డా.ఇంతియాజ్ అహ్మద్, ప్రిన్సిపాల్ వేణు గోపాల్, మహిళ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ పాఠశాలలో హెచ్ఐవి పై అవగాహన కార్యక్రమం




**నంద్యాల ఆగస్టు 12 (రిపబ్లిక్ న్యూస్) :** మండలంలోని కొత్తపల్లి గ్రామంలో లిచైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో. ప్రసాద్ రెడ్డి హెడ్ మాస్టర్ సహకారంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో

హెచ్ఐవి/ఎయిడ్స్ , సుఖ వ్యాధుల పట్ల మరియు డ్రగ్ డి- ఆడిక్షన్ లపై అవగాహన . కార్యక్రమంలో శకుంతల బాయి మాట్లాడుతూ హెచ్.ఐ.వి వ్యాధి పట్ల యువత కు హెచ్.ఐ.వి పట్ల అవగాహన కలిగి ఉండడం వల్ల హెచ్.ఐ.వి కి గురికాకుండా చూసుకోవచ్చని, చికిత్స కన్నా నివారణ మంచిదని తెలిపారు.హెచ్.ఐ.వి కేవలం అసురక్షిత లైంగిక సంబంధాలు , హెచ్.ఐ.వి ఉన్న గర్భిణీ నుండి పుట్టబోయే బిడ్డకు, హెచ్ఐవితో కలుషితమైన సూదులు సిరంజీలు, పరీక్షింపబడని రక్తము ద్వారా మాత్రమే సంక్రమించే అవకాశం ఉందని తెలిపారు. ఇక ప్రభుత్వ ఆసుపత్రులలో హెచ్.ఐ.వి పరీక్షలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని అలాగే పరీక్షలు చేయించుకున్న వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. అదేవిదంగా,హెచ్.ఐ.వి. ఉంది అని నిర్ధారణ అయితే జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏ ఆర్ టి కేంద్రాలు, లింక్ ఏ ఆర్ టి కేంద్రాల ద్వారా ఉచితంగా మందులు అందుబాటులో ఉన్నాయని, మందులు వాడుతూ, వైద్యుల సలహాలు పాటించినట్లయితే ఎటువంటి ఆరోగ్య పరమైన ఇబ్బందులు లేకుండా జీవితం కొనసాగించవచ్చు అని తెలియచేసారు. హెచ్.ఐ.వి. ఉందనే కారణంతో వివక్ష చూపకూడదు అని, అది హెచ్.ఐ.వి./ ఎయిడ్స్ చట్టం – 2017 ప్రకారం శిక్షార్హమైన నేరమని తెలియచేసారు. హెచ్.ఐ.వి. పట్ల ఎటువంటి సందేహాలు/ అనుమానాలు ఉన్నా జాతీయ హెల్ప్ లైన్ 1097 కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చని తెలియచేసారు. కండోమ్ బాక్సు ఇబ్బందులు గురించి చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం ఉమ్మడి కర్నూల్ జిల్లాలో గ్రామాల్లో అవగహన సదస్సులు మరియు సేవలు అందించడం జరుగుతుంది. ముఖ్యముగా యువత, మహిళలు, పొదుపు సంఘాలు, కార్మికులు , గ్రామ ప్రజలను భాగస్వాములు చెయ్యాలి అని చేప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో మధుర వాణి, మల్లారెడ్డి, టీచర్స్, విద్యార్థులు పాల్గొనడం జరిగింది..

# భారీ వర్షాలకు జలకనూరు, మద్దిగుండం చెరువులకు గండి



**గండి పడిన చెరువులకు వెంటనే మరమ్మతులు చేపట్టడం జరుగుతుంది**

**చెరువులను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్**

**నంద్యాల, ఆగస్టు:12వి రిపబ్లిక్ న్యూస్** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు జలకనూరు, మద్దిగుండం చెరువులకు గండి పడడం జరిగిందని గండి పడిన చెరువులకు వెంటనే మరమ్మతులు చేపట్టి సమస్య పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ సంబంధిత అధికారులకు సూచించారు.

సోమవారం జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ జలకనూరు, మద్దిగుండం చెరువులను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ.... నంద్యాల జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు జలకనూరు, మద్దిగుండం చెరువులకు గండిపడడం జరిగిందని గండిపడిన చెరువులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు.చెరువులకు గండి పడడం వల్ల జలకనూరు, చింతలపల్లి, సుంకేసుల పంటలకు ప్రమాదం జరుగుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారని ఈ చెరువుల మరమ్మత్తు పనులు పూర్తి చేసి సమస్యను పరిష్కరించాలన్నారు.ఇందులో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మరమ్మత్తు పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

# వాడవాడలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు

**రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల, ఆగస్టు 12( రిపబ్లిక్ న్యూస్):-** ప్రజల్లో దేశభక్తి ఉట్టిపడేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలను నిర్వహించాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, పేర్కొన్నారు.

మంగళవారం "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమాన్ని పురస్కరించుకొని టేక్కే మార్కెట్ యార్డ్ నుండి గాంధీ చౌక్ వరకు నిర్వహించిన భారీ ర్యాలీని రాష్ట్ర మైనార్టీ, న్యాయ, సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారితో కలిసి జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ దేశమంతా ప్రజలు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు ఉత్సాహంగా జరుపుకుంటున్నారని... ప్రతి ఒక్కరూ దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయుల జీవిత గాథలను గుర్తుచేసుకుని దేశ అభివృద్ధికి పనరంకితమవ్వాలని పిలుపునిచ్చారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగుర వేయాలన్నారు. అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారత దేశంలో కులాలు, మతాలు, విభిన్న జాతులు మమేకమై దేశ పురోభివృద్ధికి పాటుపడాలన్నారు. దేశ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుంటూ సత్సంకల్పంతో రాష్ట్ర ప్రధానమంత్రి హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టి ప్రతి ఒక్కరూ పాల్గొనేలా పిలుపునిస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని సీఎం ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు జరుపుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగానే పట్టణంలో నిర్వహించిన భారత జాతీయ జెండా భారీ ర్యాలీలో వివిధ పాఠశాలల విద్యార్థులు, జిల్లాధికారులు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తిని చాటుకోవడం సంతోషదాయకమన్నారు. దేశవ్యాప్తంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్న నేపథ్యంలో స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగనిరతిని, వారు దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటూ భావితరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.

### హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో 100 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ

హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు జిల్లా అధికారులు కలిసి 100 మీటర్ల జాతీయా పతాకంతో టేక్కే మార్కెట్ యార్డ్ నుండి గాంధీ గాంధీ చౌక్ వరకు భారీ ర్యాలీ చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా గాంధీ చౌక్ నందు ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి రాష్ట్ర మైనార్టీ, న్యాయ, సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్, జిల్లా కలెక్టర్ జి రాజకుమారి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో పర్యాటక అధికారి సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ సేఫ్టీ పై అవగాహన, ఆటోలకు ప్రత్యేకమైన ట్రాఫిక్ పి.ఎస్. నెంబర్ కేటాయింపు

**ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా**



**నంద్యాల క్రైం, ఆగస్టు 12, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణ ట్రాఫిక్ పోలీసులు మంగళవారం రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా నంద్యాల పట్టణంలోని ఆటో డ్రైవర్లను మున్సిపల్ టౌన్ హాల్ నందు సమావేశపరిచి రోడ్డు సేఫ్టీ పై అవగాహన కల్పించడంతోపాటు ఆటోలకు ప్రత్యేకమైన ట్రాఫిక్ పి.ఎస్.నెంబర్ ను కేటాయించడం జరుగుతుంది. నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ మంద.జావళి ఆల్ఫోన్స్ మార్గదర్శకత్వంలో పట్టణంలో తిరిగే ఆటోలకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వారు ఆటోలకు ప్రత్యేకమైన పోలీస్ నెంబర్ ను ఇవ్వడం జరుగుతుంది. దీని ముఖ్య ఉద్దేశం ప్రయాణీకులు ఆటో–రిక్షా వివరాలను సులభంగా గుర్తుంచుకోవడం, వాహనాలకు చెల్లుబాటు అయ్యే పత్రాలు ఉన్నాయో లేదో ధ్రువీకరించడం, ఆటో డ్రైవర్లలో జవాబుదారీతనాన్ని మెరుగైన వాహన పర్యవేక్షణకు ఉపయోగపడుతుంది. ఏదైనా నేరం జరిగిన వెంటనే సులువుగా కనిపెట్టేందుకు ఈ పద్ధతి ఎంతగానో ఉపయోగపడుతుందని పోలీసు అధికారులు తెలియజేశారు. భవిష్యత్తులో ట్రాఫిక్ పి.ఎస్.లో నమోదు కాని వాహనాలకు నంబర్లను కేటాయించేందుకు సులభమౌతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా, ఆటో డ్రైవర్లకు మోటారు వాహనాల చట్టం యొక్క నియమాలు, నిబంధనల గురించి అవగాహన కల్పిస్తారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినందుకు భారీ జరిమానాలతో సహా కఠినమైన జరిమానాల గురించి కూడా వారికి హెచ్చరికలు అందిస్తారు. ఈ కార్యక్రమం నంద్యాల పోలీసులు రోడ్డు భద్రతను పెంపొందించడం, పట్టణంలో క్రమశిక్షణతో కూడిన ట్రాఫిక్ వాతావరణాన్ని పెంపొందించడం వైపు తీసుకున్న చురుకైన చర్యను సూచిస్తుంది.

# పాఠశాల విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి

**ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యానందించాలి**

**విద్యాభివృద్ధి చెందుతే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుంది**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




**నంద్యాల, ఆగస్టు 12 (రిపబ్లిక్ న్యూస్):** పాఠశాల విద్య అభివృద్ధి చెందుతే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని విద్యాశాఖ అధికారులు పాఠశాల విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు.

మంగళవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో జిల్లా విద్యాశాఖ వారి ఆధ్వర్యంలోఎంఈఓ లు, డిప్యూటీ డీఈవోలు,మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్, గిరిజన సంక్షేమ శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతో జిల్లాస్థాయి స్కూలింగ్, బిల్డింగ్ బ్లాకు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనజిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ....భారత ప్రధాని నరేంద్ర మోది గారు మన దేశం 2047 కల్లా అభివృద్ధి చెందిన దేశంగా మార్పు చెందాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నారన్నారు. 2047కి భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 100 సంవత్సరాలు పూర్తవుతుందన్నారు. నంద్యాల జిల్లాలోని ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ప్రతి సబ్జెక్టులో 100 శాతం మార్కులు సాధించే విధంగా వారిని తీర్చిదిద్దాలన్నారు.విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యసాధన కోసం తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేందుకు పాఠశాల విద్య నుంచే విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యనందించాలన్నారు. విద్యలో వెనుకబడిన వారిని గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి మంచి మార్కులు సాధించే విధంగా చూడాలన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా ఉపాధ్యాయులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం టెక్నాలజీ పెరిగిపోతుందని టెక్నాలజీని ఉపయోగించుకొని విద్యాభివృద్ధి చెందే విధంగా చూడాలన్నారు. ఇందుకోసం ప్రస్తుతం పాఠశాల విద్య ఎలా ఉంది. ఇందులో ఏమేమి సమస్యలున్నాయి ఈ సమస్యలను అధిగమించడానికి మనం ఏమిచేయాలి ఎలా చేస్తే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం జరుగుతుంది వంటి విషయాలను జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులకు కూలంకుశంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డీఈవో జనార్దన్ రెడ్డి, ఎంఈఓ లు, డిప్యూటీ డీఈవోలు,మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఐసిడిఎస్ అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ,సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# పెరిగిన ధరలకు కనుగుణంగా కనీస వేతనాలు పెంచుతూ జీవోలను వెంటనే సవరించాలి

**2021లో కనీస వేతనాలు పెంచుతూ జారీ చేసిన ప్రిలిమినరీ జీవోలను యథాతథంగా గెజిట్ చేయాలి**

**వేతనాల పెంపులో సుప్రీంకోర్టు సిఫార్సులను పరిగణంలోకి తీసుకోవాలి**

**కనీస వేతనాలు రూ. 26 వేలకు పెంచాలి**

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్**

**సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా**

**జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన సిఐటియు నాయకులు**






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 13రిపబ్లిక్ న్యూస్**
పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల కనీస వేతనాలు పెంచుతూ జీవోలను వెంటనే సవరించాలని, కనీస వేతనాల సలహామండలి సిఫార్సులు అమలు చేయాలని, 2021లో జారీ చేసిన ప్రిలిమినరీ జీవోలను యథాతథంగా గెజిట్ చేయాలని, వేతనాల పెంపులో సుప్రీంకోర్టు సిఫార్సులు పరిగణంలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు..
ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులకు కనీస వేతనాలు పెంచుతూ జీవోలు జారీ చేయాలని జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేసి అనంతరం జిల్లా కలెక్టర్ గారికి సిఐటియు నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది..ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ రాష్ట్రమేర్పడిన పదేండ్లలో నాలుగు కనీస వేతనాల సలహా మండళ్లు చేసిన సిఫార్సులను బుట్ట దాఖలు చేశారని అన్నారు గత బిఆర్ఎస్ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు కనీస వేతనాలను పెంచడంలో నిర్లక్ష్యం చేశారని అన్నారు. 2021లో కనీస వేతనాల సలహా మండలి సూచనల మేరకు ఐదు షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ జీవోలను గత బిఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిందని కానీ యాజమాన్యాల ఒత్తిడితో గెజిట్ చేయకుండా పెండింగ్లో పెట్టిందని అన్నారు. షెడ్యూల్ పరిశ్రమల కార్మికులు కనీస వేతనాల ఐదు జీవోలను గెజిట్ చేయకపోవడం వల్ల పెద్ద ఎత్తున కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.. ప్రభుత్వం కార్మికులను శ్రమదోపిడి గురిచేస్తు పారిశ్రామిక వేతలకు వత్తాసు పలుకుతుందని అన్నారు.. కార్మిక వ్యతిరేక విధానాలను ప్రభుత్వం విడనాడాలని అన్నారు. కనీస వేతనాలు పెంపులో సుప్రీంకోర్టు సిఫార్సులు పరిగణంలోకి తీసుకోవాలని అన్నారు. కనీస వేతనాలు సలహా మండలి సూచనలను తీసుకొని 73 రకాల షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున కార్మికుల పోరాటాలు తప్పవని హెచ్చరించారు.. హక్కుల సాధనకు కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి, జిల్లా కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ సిఐటియు నాయకులు రమేష్ శంకర్ లింగం మహేష్ నరేష్ మైపాల్ లక్ష్మణ్ ప్రవీణ్ ఎల్లయ్య సునీత నర్సమ్మ కార్మికులు తదితరు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ని హత్య చేసే ప్రయత్నం చేసిన కాంగ్రెస్ గుండాలు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 13రిపబ్లిక్ న్యూస్**
శంకరంపేట్ (%A%) మండలంలో నేడు సాయంత్రం పలు సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేసి స్థానిక మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ ఇంటి వద్దకు చేరుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి మరియు మాజీ ఎంపీపీ పై కర్రలు ఇనుప రాడ్లతో వారి కారు పైకి సుమారు 50 మంది కాంగ్రెస్ గుండాలు ఒకేసారి ఎగబడి మాజీ ఎమ్మెల్యే మరియు మాజీ ఎంపీపీ హత్య చేసే ప్రయత్నం చేశారు.
బిడ్డ కాంగ్రెస్ నాయకుల్లారా నారాయణఖేడ్ నియోజకవర్గం మరియు శంకరంపేట మండలంలో బిఆర్ఎస్ పార్టీ పైన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పైన పెరుగుతున్న ఆదరణను సహించలేక వ్యక్తిగత దాడులకు దిగుతున్నారు. మాకు వ్యక్తిగత దారులకు దిగడం చేతకాక కాదు మా కార్యకర్తలు మేము నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఉండాలని కోరుకొని ఎలాంటి దాడులకు గొడవలకు పాలుపడటం లేదు. దాని అలుసుగా భావించి మీరు అభివృద్ధి చేయడం చేతగాక మీరు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం చేతకాక. మేము ఈ నియోజకవర్గ ప్రజలకు అన్ని విధాల అండగా ఉంటూ మీకంటే ఎక్కువగా వారికి సేవలు చేస్తున్న దాన్ని మరియు మిమ్మల్ని అనుక్షణం ప్రశ్నిస్తూ మీ దుర్మార్గాలను ఎండగడుతున్న దానిని జీర్ణించుకోలేక మాపై వ్యక్తిగత భౌతిక దాడులకు దిగడం సరికాదని హెచ్చరిస్తున్నాము.
మేము గాని మా టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గాని వ్యక్తిగత దాడులకు దిగితే బిడ్డ కాంగ్రెస్ నాయకుల్లారా ఏ ఒక్కరు కూడా మీ ఊర్లలో నీ గల్లీలో తిరగలేరని హెచ్చరిస్తున్నాము తస్మాత్ జాగ్రత్త. మీకు దమ్ముంటే మీకు శాతనైతే నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపించండి అంతేగాని మాజీ ఎమ్మెల్యే పైన వ్యక్తిగతంగా దాడులకు దిగితే దానికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అని హెచ్చరిస్తున్నాం.అలాగే నేడు పోలీస్ సమయానికి చేరుకోకపోతే మాజీ ఎమ్మెల్యే మరియు మాజీ ఎంపీపీ ప్రాణాలతో బయటపడి వారు కాదు దీనికి ప్రత్యక్ష సాక్షులు అక్కడున్న పోలీసులు కాబట్టి పోలీసు వారు ఈ చర్యను ప్రత్యక్షంగా చూశారు కాబట్టి చర్యకు పాల్పడిన వారిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

# దొంగల బెడద

## భయాందోళనలో పట్టణ ప్రజలు

## పనిచేయని సీసీకెమెరాలు



**రాయికల్ పట్టణం ఆగస్ట్ 12 (రిపబ్లిక్ న్యూస్ )**
జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ పట్టణంలో వరుస దొంగతనాలతో బల్దియా ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. సీసీకెమెరాలు పనిచేయకపోవడంతో దొంగలు తాళం వేసి ఉన్న ఇళ్లను మరియు షాప్ లను టార్గెట్గా దొంగ తనాలకు పాల్పడుతున్నారు. పోలీసులు కేవలం పట్టణంలోనే మెయిన్ రోడ్ల మీదే గస్తీ తిరగడంతో దొంగలు తాళం వేసి ఇళ్లను టార్గెట్గా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల రాయికల్లో చింత ప్రకాశ్, మోర శంకర్, ప్రభుత్వ ఉద్యోగి ఇంట్లో, పట్టణంలోని జీఎంఆర్ ఎలాక్రిషన్ దుకాణం పిప్పరి పురుషోత్తం ఇలా వరుసగా చోరీలు జరిగినప్పుడే పోలీసు సిబ్బంది. సీసీ కెమెరాలు ఎక్కడ పనిచేస్తున్నాయని 2-3రోజుల పాటు వెతికి వదిలేయడం పరిపాటిగా మారింది.అంతే కాకుండా



మండంలోని పోలీస్ స్టేషన్కు కూతవేటు దూరంలో కుమ్మరిపెల్లి గ్రామా ల్లో వరుసగా పంచాయతీ బాల్రజ్, బోంగు రాజులకు చెందిన వ్యవసాయల మోటార్లను దొంగ లు ఎత్తుకెళ్లారు.
సీసీకెమెరాలు పని చేయక యథేచ్ఛగా చోరీలు రాయికల్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో మూడేళ్ల క్రితం రూ.20 లక్షల వ్యయంతో రాయికల్ పట్టణం లోని ప్రధాన కూడళ్ల వద్ద 22 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. సీసీకెమెరాల టెండర్ దక్కించు కున్న కాంట్రాక్టర్ పర్యవేక్షణ లేకపోవడంతో ఉన్న సీసీకెమెరాలు సైతం పనిచేయడం లేదు. దీంతో పట్టణంలో దొంగతనాలు జరుగుతున్న సమయం

**బల్దియాలో పనిచేయని సీసీకెమెరాలు**
లో పోలీసులకు దొంగలను పట్టుకోవడంలో ఇబ్బం ది అవుతోంది. ఒకవైపు జిల్లా ఎస్పీ బల్దియాలో, గ్రామాల్లో సీసీకెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆచరణలో మాత్రం శూన్యంగా మారింది. ఇప్పటికైనా బల్దియా లో సీసీకెమెరాలను వినియోగంలోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.
భయంగా ఉంది

# శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల నందు"డ్రగ్స్ వద్దు బ్రో "అనే కార్యక్రమం

**డ్రగ్స్, గంజాయి రహిత సమాజమే లక్ష్యం... సమిష్టి కృషితో డ్రగ్స్ ను పారద్రోలుదాం**




**నంద్యాల క్రైం, ఆగస్టు 12, (రిపబ్లిక్ న్యూస్):**
సబ్ డివిజన్ పాణ్యం పోలీస్ స్టేషన్ పరిధిలో గల శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల నందు మంగళవారం మాదకద్రవ్యాల వలన కలుగు నష్టాలపై అవగాహన కార్యక్రమం పాణ్యం సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ రెడ్డి, ఈగల్ సిబ్బంది నిర్వహించారు. ఈగల్ టీం ఐజి అకే.రవికృష్ణ ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా జిల్లా నోడల్ ఆఫీసర్ అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు వారి సూచనలతో శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల నందు మాదక ద్రవ్యాల అవగాహన సదస్సు ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ యువతను మాదకద్రవ్యాల వాడకంనుంచి దూరంగా ఉండాలని మాదకద్రవ్యాలు వినియోగించడం వలన కలిగే నష్టాలను వివరించారు. విద్యార్థి దశ నుండి మంచి ప్రవర్తన కలిగి ఉండడం వలన భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని, ధూమపానం, మద్యపానం డ్రగ్స్ లాంటివి తీసుకోవడం ఫ్యాషన్ గా అలవాటు కావడం అది నాశనానికి తొలిమేట్టు అనేది విద్యార్థులు గుర్తించుకోవాలని, అది చివరకు గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిస కావడమే కాకుండా జీవితం నాశనం అవుతుంది.వాటికి దూరంగా ఉండాలని, విద్యార్థులకు సూచించడం జరిగినది. ప్రతి కళాశాలలో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, వారు తమ చుట్టూ పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల గురించిన సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు గాని , వాట్సప్ నెంబర్ 8977781972కు సమాచారం ఇవ్వాలని అలా ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది ఈగల్ టీం సిబ్బంది పాల్గొన్నారు.

# రాత్రి కాగానే చీకటి మయంగా మారిన మన్సున్పూర్ పరిశీలిస్తున్న జిఎంఆర్ ఫౌండేషన్ టీమ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 13రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ మున్సిపాలిటీ 8వ వార్డ్ మన్సున్పూర్‌లో సర్కిల్ ప్రాంతంలో వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి సమయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ఆరు నెలలుగా దీపాలు వెలగకపోయినా అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రాత్రి వేళల్లో చీకటితో నిండిన వీధుల్లో పాదచారులు, వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ జిఎంఆర్ టీం సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తుకారాం,విజయ్ కుమార్, విట్టల్,మేస్త్రి భూమయ్య, చిన్న బుమయ్య,సురేష్, ప్రవీణ్,దశరత్,బబ్లు పరిస్థితిని పరిశీలించి, మున్సిపల్ అధికారులను తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 12 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని సి.ప్రభాకర్ భవన్ ఏఐఎస్ఎఫ్ కార్యాలయం ముందర ఏఐఎస్ఎఫ్ 90,వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ కోరుట్ల కన్వీనర్ ఎండి ఘనీ మాట్లాడుతూ ఆగస్టు 12,న ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించి 90 సంవత్సరాలు పూర్తి అవుతుందని తెలిపారు. భగత్ సింగ్, రాజు గురు, సుగుదేవ్, ఆజాద్ ప్రేమ్ నారాయణ్, భార్గవ్, బద్రుద్దీన్ ల నాయకత్వాన ఉత్తర్ ప్రదేశ్ రాజధాని లక్నోలో బినారస్ విశ్వవిద్యాలయంలో 1936 ఆగస్టు 12,న ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందని అన్నారు. భారతదేశంలో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన మొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని, ఆనాడు బానిస చెర నుండి మాతృభూమి విముక్తికై విరోచిత స్వాతంత్ర ఉద్యమంలో పోరాడిన విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ మాత్రమేనన్నారు. భరతమాత బానిస సంకెళ్ళ నుండి విముక్తి కావాలని ఎందరో విద్యార్థులు, విప్లవ కిషోర్లు బలిదానం చేసిన ఘనమైన చరిత్ర కలిగిన మన దేశంలో ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ పోరాటాలు, త్యాగాలు ధ్యేయంగా దేయంగా ఏర్పాటైన విద్యార్థి సంఘం అని పేర్కొన్నారు. స్వతంత్ర ప్రభుత్వ విద్య పరిరక్షణకై శాస్త్ర విద్యా విధానముకై విద్య కామన్ విద్యా విధానం అమలుకై శాస్త్రీయ విద్యకై నిరంతరం పోరాటం సాగిస్తూ 89 సంవత్సరాలు పూర్తి చేసుకుని 90,వ సంవత్సరంలో అడుగుపెట్టిన మొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు శివప్రసాద్ ఏఎస్ఎఫ్ నాయకులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు

# రేజింతల్ శ్రీ సిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్న నారాయణాఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 13రిపబ్లిక్ న్యూస్** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం లోని పవిత్ర పుణ్యక్షేత్రం రేజింతల్ లో శ్రావణమాస అంగర చతుర్థి సందర్భంగా రేజింతల్ శ్రీ సిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన రైతులకు మంచి పంటలు పండాలని ప్రజలందరిని సుకసంతోషాలతో ఆశీర్వది%శీ%చాలని కోరిన నారాయణాఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి,వారితో పాటు శంకర్ సెట్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్,శివాజీ పాటిల్ మాజీ జడ్పీటీసీ,సంగన్న న్యాయవాది,శ్రీకాంత్ రెడ్డి, జైపాల్ రెడ్డి,మోహన్ రెడ్డి,సంగ రెడ్డి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైభవంగా 354 వ శ్రీ రాఘవేంద్ర స్వామి ఉత్తరాదనా

**అభిషేకం, తులసి మాల పూజ పల్లకి సేవ -స్వామివారిని దర్శించుకున్న భక్తులు**





**తాండూరు ఆగస్టు 12 (రిపబ్లిక్ న్యూస్)** తాండూరు పట్టణంలో ఉత్తరాది మఠంలో కొలువుదీరిన శ్రీ రాఘవేంద్ర స్వామి దేవాలయం లో వైభవంగా 354 వ శ్రీ రాఘవేంద్ర స్వామి ఉత్తరాదన మహోత్సవలు జరిగాయి. మంగళవారం శ్రీ రాఘవేంద్ర స్వామి కి అభిషేకం, తులసి మాల పూజ, మహా మంగళహారతి, పల్లకి సేవను వైభవంగా నిర్వహించారు. గత మూడు రోజుల నుంచి దేవాలయంలో ప్రత్యేక ఆరాధన కార్యక్రమాలను భక్తులు వేద పండితులచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న పరిమళ గుప్త హాజరయ్యారు. ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారినీ దర్శించుకున్నారు. ఈ ఉత్తరాది మఠానికి చేయూత అందించిన దాతలకు గురించి వివరించారు.

# రేపు వైఎస్ఆర్సిపి నాయకులు విశిష్ట పూజలు చేయనున్నారు

## : నాగభూషణం రెడ్డి



**పుంగనూరు ప్రతినిధి 12 ఆగస్టు (రిపబ్లిక్ న్యూస్)**
ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథన్ రెడ్డి కి ప్రభుత్వం పెట్టిన కేసుల నుండి బయట రావాలని ఆమినిగుంట గ్రామపంచాయతీ నాయకులు తిరుపతి రోడ్డు కడియాల కుంట దగ్గరలో శ్రీ ఆంజనేయ స్వామి గుడిలో స్వామివారికి అభిషేకము, విశిష్ట పూజలు నిర్వహిస్తారని కావున వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు, అభిమానులు, కార్యకర్తలు ,నాయకులు అందరూ పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని చౌడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణంరెడ్డి తెలిపారు.